





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 91 | వెల : 4 | ఆదివారం 16 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




# రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా...

- అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు
- ప్రజలకు మేలు జరగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన
- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 15:** ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల ప్రాతిపదికగానే ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో చేర్చాం, గవర్నర్ ప్రసంగంపై సభలో వచ్చే సూచనలు, సలహాలను బడ్జెట్‌లో ప్రతిబింబించే ప్రయత్నం చేస్తాం, అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడుపదలుచుకోలేదు. ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా, పెట్టుబడులను తెచ్చి, వీలైనంత మేరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయంతో ఆలోచనలు చేస్తున్నాం. రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయ వివరాలను తెలియజేస్తూ, ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు.

వివరాలు 2లో

# ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు



**న్యూఢిల్లీ,మార్చి15:** ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయా లన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగు తున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు -ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించను న్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నా రు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధికారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం



**/హైదరాబాద్, మార్చి 15:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శిం చారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా

వివరాలు 2లో



## సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం : ఆర్.కృష్ణయ్య

**/హైదరాబాద్, మార్చి 15:** సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ప్రభుత్వం నిర్వహించే వేలంలో ఎవరూ పాల్గొనవద్దని, ఆ భూములను కొనుగోలు చేస్తే అందులో అడుగుపెట్టనీయబోమన్నారు. భూముల విక్రయంపై ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామన్నారు. భూముల విక్రయాలను ఆపకపోతే ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాచిగూడలోని ఓ హొటల్‌లో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్

వివరాలు 2లో

# అసెంబ్లీలో పల్లా X భట్టి



**/హైదరాబాద్, మార్చి 15:** తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండి పడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని

వివరాలు 2లో



## జన జీవనంలోకి మావోయిస్టులు

- భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

**/భద్రాద్రి కొత్తగూడెం,మార్చి15:** తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి

వివరాలు 2లో

# పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ



**/హైదరాబాద్, మార్చి 15:** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు

వివరాలు 2లో

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు



**/హైదరాబాద్, మార్చి 15:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తతి ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకా శం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీ లో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయిస్తే ఊరుకోం : ఆర్.కృష్ణయ్య

(మొదటి పేజీ తరువాయి)

అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గచ్చిబౌలిలో సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూమిని అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, ఓయూ జేఏసీ చైర్మన్ రాజు, బీసీ సంఘాల నేతలు కోల జనార్దన్, నందగోపాల్, ఉదయ్, చెరుకు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతేలేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రో÷-డడెక్కి ధర్నాలు కూడా చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని.. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జన జీవనంలోకి మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి



జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్,

# రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎంత చిత్తశుద్ధితో చేశామన్నది చెప్పారు. బీసీ కులగణన అవసరం, ఆవశ్యకత, జరిగిన తీరును సమగ్రంగా వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఒక ప్రాతిపదిక కావాలని, అందుకోసం చిత్తశుద్ధితో కులగణన చేశామని వివరించారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణలో వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రైతులను రుణ విముక్తులను చేయాలని రెండు లక్షల రుణ మాఫీ చేశాం. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పంట కొనుగోలు, సన్నవడ్లకు బోనస్, రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు కమిషన్ ఏర్పాటు వంటి రైతులకు తోడ్పాటును అందించే కార్యక్రమాలను సోదాహరణగా వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేసిన చర్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. విభజన తర్వాత రాష్ట్ర నీటి వాటా సాధనకు ఎలాంటి ప్రయత్నాలు చేసిందీ వివరించారు. తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నీటి వాటా కోసం చేస్తున్న ప్రయత్నాలు, పోరాటాలను తెలిపారు. గత పదేళ్ల కాలంలో నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ వాటా దక్కించుకోవడంలో ఎలా విఫలమైందీ ప్రాజెక్టుల వారిగా ముఖ్యమంత్రి వివరించారు. మహిళల సాధికారత కోసం చేపట్టిన పనుల ఒక్కొక్కటిగా సమగ్రంగా వివరించారు. అలాగే గత పదేండ్లలో విద్యా రంగ పరిస్థితులను విడమరుస్తూ, విద్యా రంగ అభివృద్ధికి 15 నెలలుగా ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సభముందు ఆవిష్కరించారు. పదేళ్లుగా నిర్వీర్యం చేసిన యూనివర్సిటీలను తిరిగి జీవం పోయడానికి చేసిన ప్రయత్నాలను చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించని పరిస్థితులను అధ్యయనం చేసి సాంకేతిక నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలతో ఒప్పందాలు, దశాబ్దాలుగా మూస పద్ధతిలో నడుస్తున్న ఐటీఐలను ఆధునిక సాంకేతికత జోడించి ఏటీసీలుగా మార్చుతున్న విధానాలను తెలియజేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజారిందని చెబుతూ దాని ప్రతిష్టను కాపాడటానికి తీసుకున్న చర్యలను తెలియజేశారు. పేపర్ లీకేజీలతో అప్రతిష్టపాలైన పరిస్థితి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. తెలంగాణ నిరుద్యోగ రేటు కూడా తగ్గిందని గణాంకాలు వివరించారు. విద్యా రంగాన్ని పట్టించుకోని కారణంగా గత పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోయిందని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి డీఎస్సీ నిర్వహించి 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, బదిలీల ప్రక్రియ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలలను మెరుగుపరచడానికి అవసరమైతే చట్ట సభల్లో ప్రత్యేకంగా చర్చ చేసి అవసరమైన చర్యలను తీసుకుందామని అన్నారు. పూర్తి నిర్లక్ష్యంలోకి నెట్టబడిన గురుకులాల్లో ఏండ్ల కొద్ది పెంచని డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని చెప్పారు. నిరంతరం రాష్ట్ర రక్షణలో నిమగ్నమవుతున్న పోలీసు కుటుంబాల పిల్లల కోసం సైనిక్ స్కూల్ తరహాలో ప్రత్యేక స్కూల్‌ను ప్రారంభించడం వంటి అనేక చర్యలను వివరించారు. రాష్ట్రం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుందని, దేశ ప్రధానమంత్రి గారితో సహా ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు, నిధుల గురించి అడిగిన వివరాలను సభ ముందు పెట్టారు. ఏపీ మంత్రులను కలిసిందీ ఏ ఏ ప్రాజెక్టుల కోసం సహకరించాలని కోరిందీ విడమరిచారు. హైదరాబాద్ చారిత్రాత్మక లాల్ దర్వాజ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి రూ.20 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన విషయాన్ని చెప్పారు. వరంగల్‌కు విమానాశ్రయం సాధించినట్టుగానే ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్ విమానాశ్రయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. 2022 లో ఉభయ సభల్లో గవర్నర్ గారి ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారని, 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూడా అలాంటి ప్రయత్నం జరగ్గా, న్యాయస్థానం జోక్యంతో విధిలేని పరిస్థితిలో గవర్నర్ ప్రసంగానికి అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చిందని గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. రాజ్యాంగ సంస్థలైన కేంద్రం, గవర్నర్, న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ... రాష్ట్రాలు అన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలను గౌరవించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు కట్టుబడి తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి:ఎంఎల్‌సి కవిత



/హైదరాబాద్, మార్చి 15:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు నుద్దేశించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ కె.కవిత డిమాండ్ చేశారు. శనివారం శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కెసిఆర్‌పై ఉపయోగించిన మాటలను ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని సూచించారు. మనమంతా కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం, ఇవాళ ఏం చేస్తామో మళ్ళీ అది మనకు వాపస్ వస్తుంది, గత ఐదారేండ్లు కాంగ్రెస్ వాళ్లు చేసిన పనే తిరిగి వాళ్లకు చుట్టుకుంటున్నది అని కవిత వ్యాఖ్యానించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనా చారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని ఆమె విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హుందాగా రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగించిన భాషను తాము ప్రయోగించలేమన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

## ● కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్



/హైదరాబాద్, మార్చి 15: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ ఫ్యూచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. అయితే సీఎం మాట్లాడుతున్న సమయంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు. ప్రజల కోసం విపక్షాలు సూచనలు చేస్తే స్వీకరిస్తామన్నారు. గత ప్రభుత్వం కేబినెట్ ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగం ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌కు గవర్నర్ వ్యవస్థపై నమ్మకం లేదన్నారు. అప్పులతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి ఏడాదిలోనే రూ.20 వేల కోట్లకుపైగా రుణమాఫీ చేశామన్నారు. మార్చి 31 నాటికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని స్పష్టం చేశారు. భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామన్నారు. రైతుల నుంచి ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తామని వెల్లడించారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. గతంలో ఎక్కడ పంట పండినా కాళేశ్వరం వల్లే అన్నారని.. కానీ కాళేశ్వరం నీళ్లు లేకున్నా రికార్డ్ స్థాయిలో ధాన్యం పండిందని తెలిపారు. గత

# అసెంబ్లీలో పల్లా X భట్టి

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. **2 లక్షల మంది విద్యార్థులు బడి మానేశారు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి..** గత ప్రభుత్వ హయాంలో (2014- నుంచి 2023 వరకు) 30మందికి పైగా వీసీలను నియమించినట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించా రు. దాదాపు 2లక్షల మంది విద్యార్థులు ఎం దుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

# వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

## ● అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ




/హైదరాబాద్, మార్చి 15:తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు.అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే

# విద్యార్థి దశ నుండే వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచుకోవాలి : ఆర్డీవో మధులత

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-పల్నాడు జిల్లా, నరసరావుపేట కమీషనర్, పౌర సరఫరాల శాఖ వారి ఆదేశముల మేరకు జిల్లా సంయుక్త కలెక్టర్, పల్నాడు వారి ఉత్తర్వుల మేరకు మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భముగా పల్నాడు జిల్లా, నరసరావుపేట శంకర భారతిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా విద్యాశాఖాధికారి, పల్నాడు వారు ఏర్పాటు చేసిన సమావేశమునకు ముఖ్య అతిధిగా కె. మధులత, రెవిన్యూ డివిజనల్ అధికారి, నరసరావుపేట వారు హాజరు అయినారు. "స్థిరమైన జీవన శైలికి ఒక సరళమైన పరివర్తన" అనే అంశము పై కన్స్యూమర్ క్లబ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ హెడ్ మాస్టర్ యం. పార్వతి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ సి.హెచ్.లక్ష్మి నారాయణ, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజి ఎన్.అల్లూరయ్య, పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దారులు యం.సత్యనారాయణ, కె.వి.శ్రీనివాస్, కన్స్యూమర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ సంఘాల ప్రతినిధులు పిల్లి యజ్ఞ నారాయణ, కె. కుమార్, జి. విద్యాసాగర్ లు పాల్గొని ప్రసంగించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, నరసరావుపేట వారు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవమును పురస్కరించుకొని పై అంశముపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. స్కూల్ హెడ్ మాస్టర్ యం. పార్వతి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ నగదు బహుమతులు మరియు నాలుగవ, అయిదవ స్థానాల వారికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. నేటి సమాజంలో





జరుగుతున్న కల్తీలను గుర్తించి వాటి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తూకము విషయములో, ఆన్లైన్ పేమెంట్ ల విషయములో మరియు ఓ.టి.పి. లను ఉపయోగించే సమయములో తగినంత జాగ్రత్తగా ఉండాలని, బయట వండిన ఆహార పదార్ధములు వాడరాదని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్కౌట్స్ టీచర్ వెంకట రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సమావేశములు గ్రామ స్థాయి, మండల స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత అవగాహన కల్గుతుందని అన్నారు.. లీగల్ మెట్రాలజి అధికారులు ఎన్.అల్లూరయ్య తూనికలు కొలతలలో జరిగే మోసాలను డెమో ద్వారా వివరించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ సి.హెచ్.లక్ష్మి నారాయణ పిల్లలు తీసుకొనే చిరు తిండ్ల విషయములో జరుగు రంగుల కల్తీ, టేస్టింగ్ సాల్ట్ వాడకము, కల్తీ టీపొడి గుర్తించుట మొదలగు విషయముల పై స్టాల్ ద్వారా ప్రదర్శన నిర్వహించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. కన్స్యూమర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ సంఘాల ప్రతినిధులు పిల్లి యజ్ఞ నారాయణ వినియోగదారులకు అవగాహన కల్పించు విషయమై పోస్టర్లను ఆవిష్కరించి అవగాహన కల్పించారు. జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ కార్యక్రమ నిర్వహణ జరిపి విద్యార్థిని విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచి సమావేశము ప్రశాంతముగా జరుగుటకు సహకరించారు.

## కారంపూడిలో అత్యంత పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసాయి

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-కారంపూడి పట్టణంలో ని బిషప్ భాగ్య జాన్ క్రిస్టియనా జూనియర్ కాలేజ్ లో శనివారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్ వి. బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 285 మంది విద్యార్థులకు గాను 277 మంది హాజరయ్యారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం కి 177 కి 175 మంది హాజరై.. పరీక్షలు రాశారని తెలిపారు.



ఇంటర్మీడియట్ పరీక్షలు సీ.సీ కెమెరాల నిఘా లో ప్రశాంతంగా మిగిసాయని తెలిపారు. అత్యంత పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయని బాలు నాయక్ అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్ పి. సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ బినోమా , ఎంఈఓ రవికు మార్, ఎస్సై. వాసు, హెల్త్ డిపార్ట్మెంట్ రమ్య, మౌనిక సహకారంతో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా నేటితో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిశాయని బాలు నాయక్ తెలిపారు.

# యువత మత్తుపదార్థాలకు బానిసలు కావొద్దు





### గంజాయి రహిత మండలంగా వెంకటాపూర్ ను తయారు చేయాలి
### మాదకద్రవ్యాల నిర్మలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి
### ములుగు డి ఎస్పీ రవీందర్

**ములుగు ప్రతినిధి మార్చి 15:** ప్రస్తుత సమాజంలో యువత సన్మార్గంలో నడుచుకోవాలని మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు డిఎస్పి రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని పాత నేరస్తులతో పాటు అనుమానిత వ్యక్తులకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు డిఎస్పి రవీందర్ హాజరై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ... యువత పెడదారిన వెళ్లొద్దని అన్నారు. ఉన్నత చదువు చదువుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సమాజానికి హాని చేసే మాదక ద్రవ్యాల నిర్మూలనకు మండలంలోని ప్రతి ఒక్కరు కృషి



చేయాలని కోరారు. గంజాయి రహిత మండలంగా వెంకటాపూర్ ను తయారు చేసుకోవాలని అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో అవగాహన కార్యక్ర మాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు "యాంటీ డ్రగ్స్ వారియర్స్"పేరు తో కమిటీలు సైతం ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు హాని కలిగించే గంజాయి తో పాటు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండలం లోని పాత నేరస్థులపై, సస్పెక్టెడ్ వ్యక్తులపై ఎప్పుడు నిఘా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మండలం లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందలతో తనిఖీలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. మండలంలో మత్తు పదార్థాల నివారణకు వెంకటాపూర్ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని డిఎస్పి కొనియాడారు. అనంతరం ములుగు డిఎస్పి రవీందర్ తో పాటు ములుగు సిఐ శంకర్, వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్, పోలీస్ సిబ్బంది మండలం లోని వెలుతుర్లపల్లి క్రాస్ వద్దకు చేరుకొని రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై డీఎస్పీ రవీందర్ కమిటీ సభ్యులతో చర్చించారు.

# పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో కాన్సిరాం జయంతి వేడుకలు

**- నూతన జాతీయ అధ్యక్షుడుగా దాస్ రామ్ నాయక్ ను సన్మానించిన బి.ఎం.పి పార్టీ ప్రముఖులు**



**హైదరాబాద్ 15 మార్చి,( న్యూస్ : 9 )**
బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడుగా దాసరాం నాయక్ నియామకమైన సందర్భంగా అలాగే కన్సీరామ్ జయంతి పురస్కరించుకున్న సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమరయ్య హాలులో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించిన అనంతరం జాతీయ అధ్యక్షుడికి సన్మానంను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిరిశాల శ్రీనయ్య,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,నల్లగొండ జిల్లా కార్యదర్శి కోల కృష్ణ,



ఉపాధ్యక్షుడు కళ్లెం శ్రీను, నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు చిన్నబోయిన వెంకట నరసమ్మ లతో సత్కరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారి నిర్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో బిసి బహుజనుల పట్ల కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పలు అంశాలను వివరిస్తూ మాట్లాడడం జరిగింది. బీసీ బహుజనుల పట్ల అవలంబిస్తున్న విధానాలపై భవిష్యత్తులో బలమైన పోరుబాట సాగించాలని బీసీ బహుజనలంతా ఈ అంశాలను గుర్తించి బహుజన ముక్తి పార్టీతో ముందుకు కలిసి రావాలని కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్రీయ,అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శ,ఉప కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్చార్జీలు, మండల కార్యదర్శులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కారంపూడి మండలంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-కారంపూడి మండలం లో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డు వద్ద గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు సర్పంచ్ బాణావత్ సరస్వతి బాయ్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ ఈ ఊరి బూసిరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంటా శ్రీనివాసరెడ్డి, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి కసిన్యా నాయక్, గ్రామ పెద్దలు బాలు నాయక్, కటికల బాలకృష్ణ, తదితరులు పాల్గొని గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని నిషేధిస్తూ తీర్మానం చేయడమైనది. స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడమైనది, ఈ ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ రవికుమార్, మండల ప్రత్యేక అధికారి బూసిరెడ్డి, ఎంపీడీవో, ఈవోపీఆర్ అండ్ ఆర్డి, ఏపీవో కోటిరెడ్డి, సిహెచ్ఓ మల్లయ్య, లాలూ నాయక్, ఉపాధ్యాయులు సువర్ణ రాజు తదితరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని స్థానిక బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం మండల ప్రత్యేక అధికారి స్థానిక ప్రాథమిక పాఠశాలలోనూ, అంగన్వాడీ కేంద్రంలో, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, బాలింతలకు పౌష్టికాహారాన్ని పెంచడం, కూరగాయల మార్కెట్ సెంటర్ లో, స్థానిక వీర్ల దేవాలయ ప్రాంగణంలో స్వచ్ఛతా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాలను ఈవోపీఆర్ అండ్ ఆర్ డి కసిన్యా నాయక్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు పర్యవేక్షించి పాల్గొనడం అయినది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతా కార్యక్రమాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడమైనది.

## మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : తాహసిల్దార్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కారంపూడి తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కారంపూడి పట్టణంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలు తాము నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీధులను శుభ్రంగా ఉంచాలని కోరారు. అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఆర్ ఐ వేముల. శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్ గజ్జల



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నకరికల్లు మండలం గుళ్ళపల్లి గ్రామంలో నమాజ్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, నకరికల్లు వైస్ ఎంపీపీ భాష, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జానపనార సంచులు పంపిణీ: కలెక్టర్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా మూడో శనివారం నరసరావుపేట లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జానపనార సంచులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమములో కలెక్టర్ తో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తిరుమలలో అరుదైన దివ్యక్షేత్రం రోజూ దర్శించలేం




**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 63,987 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 26,880 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 2.88 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లూ భక్తులతో నిండిపోయాయి. ట్రావెలర్స్ బంగళా వరకూ క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– తిరుమలలో కుమారధార– పసుపుధార తీర్థ ముక్కోటి ఉత్సవాలు శాస్త్రోక్తంగా ముగిశాయి. శుక్రవారం తెల్లవారు జామున 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కుమారధార తీర్థాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. కుమారధారంలో పుణ్యస్నానాలను ఆచరించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వాయవ్య దిశలో ఉందీ కుమారధార తీర్థం. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శేషాచలం ప్రకృతి సౌందర్యం మధ్య భక్తులు కుమారధార తీర్థ ముక్కోటిని దర్శించారు. కుమారధార సందర్భంగా ఈ మార్గంలో టీటీడీ ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, శ్రీవారి సేవకులు, పోలీసులు భక్తుల భద్రతను పర్యవేక్షించారు.భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారాన్ని అందించారు. పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, మంచినీటి వసతిని టీటీడీ అధికారులు కల్పించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు.అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించ లేదు. గోగర్భం నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే భక్తుల్న వెళ్లగలిగారు.అదే రోజున తిరుమలలో హోలీ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడవాహనారూఢుడై నాలుగు తిరుమాడ వీధుల్లో విహరించారు. భక్తులను కటాక్షించారు. టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాజధాని అమరావతిలో ఏర్పాట్లు పూర్తి.. : 300 ఆర్టీసీ బస్సులు

**అమరావతి :** అమరావతి శ్రీవారి ఆలయంలో నేడు అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణోత్సవం జరుగనుంది. దీనికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఈ సందర్భంగా 27,000 మంది ఆలయానికి వస్తారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులు శ్రీనివాస కల్యాణోత్సవానికి హాజరయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, కార్యనిర్వహణాధికారి శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకన్న చౌదరి ఇదివరకే ఆహ్వానం పత్రికను అందజేశారు.2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఆలయ నిర్మాణానికి వెంకటపాలెంలో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2019లో శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆలయాన్ని నిర్మించింది. 2022లో వైభవంగా ప్రారంభించింది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించింది.శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని.. టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు అమరావతిలోనే మకాం వేశారు. పలు దఫాలుగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణాన్ని వీక్షించడానికి వీలుగా భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు.మంచినీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో శ్రీవారి ధర్మ రథాలతో ప్రచారం చేయించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.మంచినీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో శ్రీవారి ధర్మ రథాలతో ప్రచారం చేయించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.కల్యాణోత్సవానికి భజన బృందాలు, శ్రీవారి సేవకులను ఆహ్వానించారు. వారి సేవలను వినియోగించుకుంటారు టీటీడీ అధికారులు. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా వాహనాలను ఎక్కడ నిలపాలనే విషయాన్ని భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తారు.జిల్లా, టీటీడీ అధికారులు ప్రత్యేకంగా జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సీసీ కెమెరాలతో నిరంతరం భద్రతను పర్యవేక్షించనున్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు సులువుగా ఆలయానికి చేరుకోవడానికి ఏపీఎస్ఆర్టీసీ సైత రంగంలోకి దిగింది. అమరావతి గ్రామాల నుంచి వెంకటపాలం ఆలయానికి 300 బస్సులు నడిపిస్తోంది.మరోవంక– తిరుమలలో హోలీ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడవాహనారూఢుడై నాలుగు తిరుమాడ వీధుల్లో విహరించారు. భక్తులను కటాక్షించారు. టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



## దారుణం.. పెట్రోల్ పోసుకుని ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం..




**వరంగల్:** బ్యాంకు వారి వేధింపులు తాళలేక కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. వరంగల్ నగరానికి చెందిన చిలుకూరి బ్రదర్స్.. "చిలుకూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్ ' పేరిట దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపార, కుటుంబ అవసరాల నిమిత్తం ఓ బ్యాంకు నుంచి అప్పుగా కొంత నగదు తీసుకున్నారు. వ్యాపారం నష్టాల్లో కూరుకుపోవడంతో బ్యాంకుకు వాయిదాలు చెల్లించడం ఇబ్బందిగా మారింది. దీంతో బ్యాంకు ఏజెంట్లు చిలుకూరి బ్రదర్స్ ఇల్లు, దుకాణం వద్దకు వస్తూ వారిని వేధించడం మొదలుపెట్టారు. అందరి ముందే అవమానిస్తూ కించపరిచారు.ప్రతి రోజూ ఇబ్బందులు పెడుతూ వేధించారు ఏజెంట్లు. వారి వేధింపులు తాళలేక సదరు కుటుంబసభ్యులు మొత్తం వరంగల్ చౌరస్తాలో ఆత్మహత్యాయత్నం చేశారు. అంతా కలిసి ఒంటిపై పెట్రోల్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. మంటల్లో కాలిపోతూ ఆర్తనాదాలు చేశారు. అయితే అక్కడ ఉన్న స్థానికులు బాధితులను కాపాడే ప్రయత్నం చేశారు. మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అనంతరం 108కి సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. బాధితులను పరీక్షించిన వైద్యులు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు.

# అమెరికా కలలు భారతీయ విద్యార్థుల కష్టాలు!

**అమెరికా :** అమెరికా... ఎందరికో అంతులేని ఆశల గమ్యం. అక్కడి మాస్టర్స్ డిగ్రీ, మంచి ఉద్యోగం, సుఖమైన జీవితం – ఎన్నో కలలు. కానీ, ఈ కలలు ఇప్పుడు వేలాది మంది భారతీయ విద్యార్థులకు పీడకలగా మారుతున్నాయి.వేలాది మంది భారతీయ విద్యార్థులకు, మాస్టర్స్ డిగ్రీ ఉజ్వల భవిష్యత్తుకు తలుపులు తెరుస్తుందని భావించారు. అయితే, ఇది ఇప్పుడు భయంకరమైన ఆర్థిక పరిస్థితిగా మారింది. ఉద్యోగం లేకపోవడం, భారీ రుణాలు, తిరిగి చెల్లించలేని రుణాలతో భారతదేశానికి తిరిగి వెళ్లాలనే భయంతో ఒక భారతీయ గ్రాడ్యుయేట్ తమ బాధను పంచుకున్నారు. తమ కలలను కొనసాగించాలా లేదా వదులుకొని ఇంటికి తిరిగి వెళ్లాలా అనే సందిగ్ధంలో వారు చిక్కుకున్నారు.మార్చి 24 గడువు దగ్గర పడుతుండటంతో ఈ సంవత్సరం వీసా లాటరీ జరిగే అవకాశం లేదు. (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) కొంత తాత్కాలిక ఊరటనిస్తుంది, కానీ స్పాన్సర్‌షిప్‌ను హామీ ఇచ్చే యజమాని లేకుండా, ఇది పెద్దగా భరోసా ఇవ్వదు. అనేక కంపెనీలు ప్రస్తుతం అంతర్జాతీయ విద్యార్థులను నియమించడానికి వెనుకాడుతున్నాయి, ఇది ఉద్యోగ వేటను క్రూరమైన



అనుభవంగా మారుస్తోంది. రెండవ మాస్టర్స్ డిగ్రీని కొనసాగించడం వంటి ఇతర ఎంపికలు విద్యార్థులను బయటపడే మార్గం లేకుండా మరింత రుణ ఊబిలోకి నెట్టేస్తాయి.ఎంతోమంది విద్యార్థులు ఈ పరిస్థితిలో చిక్కుకున్నారు. లక్షల అప్పులు, ఉద్యోగం లేకపోవడం, తిరిగి ఇండియా వెళ్లలేకపోవడం – నరకం చూస్తున్నారు. రెండవ మాస్టర్స్ చేస్తే, అప్పులు మరింత పెరుగుతాయి. ఏం చేయాలో అర్థం కావడం లేదు. అమెరికాలో చదువుతున్న 3 లక్షల మంది భారతీయ విద్యార్థుల పరిస్థితి ఇలాగే ఉంది. ట్రంప్ ప్రభుత్వం వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో, పరిస్థితి మరింత దిగజారుతోంది. "బతకడమే కష్టంగా ఉంది" అని విద్యార్థులు ఆవేదన చెందుతున్నాడు. ప్రస్తుతం %ఖూ%లో చదువుతున్న 300,000 కంటే ఎక్కువ మంది భారతీయ విద్యార్థులు కళాశాల నుండి బయటకు వచ్చే సమయానికి మరింత దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవచ్చు.ట్రంప్, అతని సహచరులు తమ ఆంక్షల నుండి వెనక్కి తగ్గినట్లు కనిపించకపోవడంతో, మరిన్ని మంది కమ్యూనిటీ సభ్యులు భారతదేశానికి తిరిగి రావాల్సి వస్తుంది. భారతీయ విద్యార్థులు విదేశీ దేశంలో మనుగడ సాగించడానికి కష్టపడుతుండటంతో పరిస్థితి గందరగోళంగా ఉంది.భారతీయ విద్యార్థులు ఒకవైపు ఆర్థిక భారం, మరోవైపు భవిష్యత్తు గురించి భయం – ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నారు. ఎన్నో ఆశలతో వచ్చిన వారి కలలు కల్లలవుతున్నాయి. స్వదేశానికి తిరిగి వెళ్లే దారి కూడా మూసుకుపోతోంది.

# కొమ్మాల జాతరలో ఉద్రిక్తత.. పోలీస్ కాల్పుల వార్తలు, వారికి సీపీ హెచ్చరిక!



**వరంగల్ జిల్లా :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద నేడు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కొమ్మాల జాతరను పురస్కరించుకొని ప్రభ పండ్లను ప్రదర్శనగా తీసుకొని వెళుతున్న క్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభలు, కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్ల ప్రదర్శన ఉద్రిక్తతలకు కారణమైంది.కొమ్మాల జాతరలో ఉద్రిక్తతవరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల జాతరను పురస్కరించుకొనీ రాజకీయ పార్టీలు ప్రభ బండ్ల ప్రదర్శనను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తాయి. అయితే దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా ప్రదర్శన నిర్వహించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్యకర్తలు బాహాబాహికి దిగడంతో పోలీసులు లాఠీచార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నాఇక పోలీసుల తీరును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నాకు దిగారు. అధికార పార్టీకి అండగా ఉండి, కావాలని బీఆర్ఎస్ నాయకుల పైన లాఠీచార్జి చేశారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే కొమ్మాల జాతరలో పోలీసులు కాల్పులు జరిపారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. సోషల్ మీడియాలో, మీడియాలో పలువురు దీనిపైన వార్తలు రాస్తున్నారు. దీంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పందించారు.పోలీసుల కాల్పుల పైన వరంగల్ సీపీ క్లారిటీకొమ్మాలలో జరిగిన ఘర్షణకు సంబంధించిన వివరాలను వెల్లడించి పోలీసుల కాల్పుల పైన క్లారిటీ ఇచ్చారు. వరంగల్ జిల్లాలో కొమ్మాల జాతర సందర్భంగా ఈ రోజు ప్రభలను తీసుకువెళ్ళే క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. అయితే ఈ ఘటనలో పోలీసులు కాల్పులు జరిపినట్లు ప్రచారం జరుగుతుంది. దీనిపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రభబండ్ల తోపులాట ఘటనపై సీపీ చెప్పిందిదేనేడు గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లు వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట జరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదన్నారు.వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలుకొన్ని ప్రచార మాధ్యమాలలో ఈ సంఘటనలో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారన్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు రాసినా, సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టినా, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసు కుం టామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

# తెలంగాణకు మరో యునెస్కో గుర్తింపు.. నిలువు రాళ్లకు చోటు.. అంత ప్రత్యేకత ఏంటి?

**నారాయణపేట :** యునెస్కో వారసత్వ జాబితాలో తెలంగాణలోని రామప్ప ఆలయం 2021లో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు నారాయణపేట జిల్లాలోని ముడమాల్ నిలువురాళ్లు ఆ జాబితాలో చోటు దక్కించుకునేందుకు ఓ అడుగుదూరంలో ఉన్నాయి. తెలంగాణలోని నారాయణపేట జిల్లాలోని ముడమాల్ మెగాలిథిక్ మెన్‌హిర్లు లేదా నిలబడి ఉన్న రాళ్లు సుమారు 3,500 నుంచి 4,000 సంవత్సరాల నాటివి. భారత్ నుంచి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడ్డాయి. భవిష్యత్‌లో యునెస్కో గుర్తింపు కోసం నామినేట్ చేయాలనుకుంటున్న ముఖ్యమైన వారసత్వ ప్రదేశాల జాబితాగా ఈ తాత్కాలిక జాబితా పని చేస్తుంది. యునెస్కో వారసత్వం ట్యాగ్ కోసం స్థలాన్ని పరిగణించే ముందు తాత్కాలిక జాబితాలో చేర్చడం తప్పనిసరి దశ కావడం గమనార్హం.ముడమాల్ నిలువు రాళ్లు ఆదిమ మానవుల ఖగోళ పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనమని పరిశోధకలు చెబుతున్నారు. శిలాయుగంలో వాతావరణ మార్పులు, రుతువులు, కాలాలను గుర్తించడానికి ఆదిమ మానవులు వీటిని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుపుతున్నారు. ముడమాల్ యునెస్కో ప్రపంచ వారసత్వం ట్యాగ్ ను తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రొఫెసర్ కేపీ రావు వెల్లడించారు. ప్రపంచ వారసత్వ ట్యాగ్ కోసం ప్రతిపాదనను ఇప్పటికే భారత పురావస్తు సర్వేకు



పంపినట్లు తెలిపారు. 2025లో యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్ర భారతదేశ తాత్కాలిక జాబితాలో ఆరు ఆస్తులలో ముడమాల్ నిలువు రాళ్లు ఒకటి. మిగిలిన ఐదు ఆస్తులు ఛత్తీస్‌గఢ్ లోని కంగేర్ వ్యాలీ నేషనల్ పార్క్, పలు రాష్ట్రాలలోని అశోకన్ ఎడిక్ట్ సైట్లు, మధ్యప్రదేశ్,ఒడిశాలోని చౌసత్ యోగిని దేవాలయాలు, పలు రాష్ట్రాలలోని గుప్త దేవాలయాలు, మధ్యప్రదేశ్–ఉత్తరప్రదేశ్ లో బుందేలా ప్యాలెస్ కోటలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 11న యునెస్కో వారసత్వ సదస్సుకు ముడమాల్ నిలువురాళ్లపై పత్రాలు సమర్పించింది. భారత్ నుంచి ఇప్పుడు 62 స్థలాలు తాత్కాలిక జాబితాలో ఉన్నాయి.హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కేపీ రావు ప్రకారం.. 3,500 ఏళ్ల నాటి ముడమాల్ నిలువురాళ్ల దక్షిణ భారతదేశంలోం అతిపెద్ద మెగాలిథిక్ యుగం శ్మశానవాటికగా ఉండవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ కేపీ రావు 2003 నుంచి నిలువురాళ్లపై పరిశోధన చేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలలో అనేత పరిశోధనా పత్రాలను సమర్పించారు. పురావస్తు ఔచిత్యంతో పాటు ఈ రాళ్లకు ఖగోళ ప్రాముఖ్యత కూడా ఉందని ఆయన చెప్పారు. నిలువు రాళ్లతో పాటు.. వృత్తాకార నిర్మాణాలలో ఉంచబడిన చిన్న రాళ్లు, 80 ఎకరాల విస్తీర్ణంలో కొన్ని అమరికలలో ఉంచబడినట్లు కనిపించే వేలాది బండరాళ్లు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆ ప్రదేశం ప్రత్యేకతను సూచిస్తాయి. 10 నుంచి 14 అడుగుల ఎత్తు ఉన్న 80 నిలువురాళ్లు ఉన్నాయి. ఈ రాళ్లను 20 నుంచి 25 అడుగుల దూరంలో వరుసగా అమర్చబడి ఉన్నాయి.స్థానికంగా ఉండే ముడమాల్ గ్రామస్థులు.. స్థానిక దేవతను కొందరు అగౌరవపరిచిన తర్వాత రాళ్లుగా మారిపోయారని నమ్ముతారు. కాలక్రమేణా స్థానిక సమాజాలు ఈ రాళ్లను వారి సాంస్కృతిక వారసత్వంతో ముడిపెట్టాయి. వాటిని వారి నమ్మకాలు, ఆచారాలలో చేర్చారు. స్థానిక ప్రజలు ఈ రాళ్లను పవిత్రంగా భావిస్తున్నారు. వారు వాటిని "నిలువురాళ్ల తిమ్మప్ప" అని పిలుస్తున్నారు. ఓ ప్రత్యేక ఆకారంలో ఉన్న రాయిని ఎల్లమ్మగా పూజిస్తున్నారు. రాళ్లకు, స్థానిక నమ్మకాలకు మధ్య ఉన్న ఈ సం బంధం ఆ ప్రాంతం యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను ప్రదర్శిస్తుంది.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం.. రోబోలతో గాలిస్తున్నా.. తాజా పరిస్థితి ఇదే!






**హైదరాబాద్ :** ఎస్ఎల్బీసీ టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో సొరంగంలో చిక్కుకుపోయిన వారి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. నేటితో ఈ రెస్క్యూ ఆపరేషన్ కు 22వ రోజు. రోజులు గడుస్తున్నా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నా ఇంకా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల జాడ పూర్తిగా తెలియలేదు.టన్నెల్ లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్21 రోజులుగా దేశంలోనే నిష్ణాతులైన వివిధ ఏజెన్సీ ల సహాయంతో సొరంగంలో కూరుకుపోయిన కార్మికుల కోసం వెతుకుతున్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ సొరంగంలోని పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.ఇప్పటికే టన్నెల్లోకి పంపిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా 30 హెచ్పి సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ ట్యాంక్ తో కూడిన యంత్రాన్ని సహాయక చర్యల కోసం శుక్రవారం సొరంగంలోకి పంపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్లో రెస్క్యూ ఆపరేషన్ మరో రెండు రోజులు పట్టే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న యంత్రాలు మట్టిని వేగంగా సమర్థవంతంగా తొలగిస్తాయని భావిస్తున్నారు.మట్టిని తొలగించే పనిలో రెస్క్యూ బృందాలుడి1, డి2 ల వద్ద ఇప్పటికే సింగరేణి హైడ్రా, ర్యాట్ హోల్ మైనర్స్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు నాలుగు మీటర్ల లోతులో మట్టిని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను కట్ చేసి బయటకు తరలిస్తున్న క్రమంలో లోపల రెస్క్యూ ఆపరేషన్ కాస్త ఆలస్యంగా నడుస్తుంది. కార్మికులు తవ్విన మట్టిని ఎప్పటికప్పుడు పొక్లెయినర్ సహాయంతో బయటకు తెస్తున్నారు.రెస్క్యూ ఆపరేషన్ మరో రెండు రోజులు పట్టే అవకాశంఇప్పటివరకు రెండు మృతదేహాలను బయటకు తీసుకురాగా, ఇంకా 6 మృతదేహాలను గుర్తించవలసి ఉంది. గత 22 రోజులుగా కేంద్ర, రాష్ట్ర రెస్క్యూ బృందాలు అవిశ్రాంతంగా శ్రమ చేస్తున్నప్పటికీ ఇంకా మృతదేహాలను బయటకు తెచ్చి కుటుంబ సభ్యులకి అందించలేకపోయారు.

# సూసైడ్ బాంబులతో ఐసిస్ టాప్ లీడర్.. రాకెట్ తో హతమార్చిన అమెరికా



**అమెరికా:**శరీరం చుట్టూ ఆత్మాహుతి బాంబులు.. కారులో అత్యంత భద్రత నడుమ ప్రయాణం.. కానీ, అమెరికా టార్గెట్ పెడితే ఇవేవీ అడ్డుకోలేవు కదా..? ఇప్పుడు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ (ఐసిస్) టాప్ లీడర్ విషయంలో ఇదే జరిగింది. ఐసిస్ ను కూకటి వేళ్లతో పెకిలించేందుకు అమెరికా ఎన్నాళ్ల నుంచో ప్రయత్నాలు చేస్తోంది. కానీ, ఎంతకూ విజయవంతం కాలేకపోతోంది. ఇప్పుడు మాత్రం పైచేయి సాధించింది అనే చెప్పాలి. ఇంతకూ ఏం జరిగిందంటే..?ఐసిస్ పై అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ భద్రతా దళం సుదీర్ఘ కాలంగా పోరాడుతోంది. కొన్నేళ్లుగా కీలక మిలిటరీ ఆపరేషన్లు చేపట్టింది. 2017లో ఇరాక్, 2019లో సిరియాలో ఈ సంస్థను చాలావరకు నిర్వీర్యం చేసింది. కానీ ఇంకా మారుమూల ప్రాంతాల్లో ఐసిస్ గ్రూప్ కార్యకలాపాలు నడుస్తున్నాయి. ఇవి ఎప్పటికైనా ముప్పేనని అమెరికా భావిస్తోంది. శత్రువును సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా దాడి చేసింది.ఇరాక్ గడ్డపై..తాజాగా ఐసిస్ అంతర్జాతీయ వ్యవహారాల చీఫ్ అబ్దుల్లా మక్కీ ముస్లిహ్ అల్ రిఫాయ్ అలియాస్ అబు ఖదీజాను అమెరికా క్షిపణి దాడిలో హతమార్చింది. దీనికి ఇరాకీ ఇంటెలిజెన్స్, భద్రతా దళాల సాయం తీసుకుంది. ఇదంతా ఈ నెల 13న జరిగింది. కానీ, రెండు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. అయితే, ఖదీజాను హతమార్చింది ఎక్కడో తెలుసా? ఇరాక్ లో కావడం గమనార్హం.ఖదీజా.. ఐసిస్ పెద్ద నాయకుడు కావడంతో అతడికి పటిష్ఠ భద్రత ఉంది. అంతేకాదు.. శరీరానికి సూసైడ్ బాంబులు అమర్చుకుని, ఆయుధాలతో ప్రయాణిస్తున్నాడు. పైగా కచ్చితంగా ఖదీజా అని నిర్ధారించుకోలేని పరిస్థితి. దీనికి డీఎన్ఏ సాయం పొందా. గతంలో ఖదీజాపై దాడి జరగ్గా త్రుటిలో తప్పించుకున్నాడు. దీంతో అప్పట్లో అతడి డీఎన్ఏ నమూనాను సేకరించారు. తాజాగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి ఖదీజాను హతమార్చినట్లు ధ్రువీకరించారు.ఖదీజా హతమైన విషయాన్ని ఇరాక్ ప్రధాని మొదట ప్రకటించారు. తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా నిజమేనని తేల్చారు. ఖదీజాది దుర్భర జీవితం అని.. దానిని తాము ముగించామని ప్రకటించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్'లో వెల్లడించారు.

# తండ్రి ఫోన్ రిపేర్ చేయించలేదని... దారుణానికి ఒడిగట్టిన కొడుకు!



**మధ్యప్రదేశ్ :**ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా స్మార్ట్ ఫోన్ కు ఏ స్థాయిలో ప్రజలు అడిక్ట్ అయిపోతున్నారనే సంగతి తెలిసిందే. చిన్న పిల్లలకు అన్నం తినిపిం చడం దగ్గర నుంచి స్మార్ట్ ఫోన్ వాడకం మొదల వుతోంది. ఇక యువత సంగతి అయితే చెప్పే పనేలేదు. నిద్ర లేవగానే ఫోన్ చూడటం నుంచి మొదలైన రోజు.. రాత్రి ఫోన్ చూస్తూ చూస్తూనే నిద్రలోకి జారుకోవడంతో ముగుస్తోంది!అన్నం తింటున్నా.. పేరెంట్స్ తో మాట్లాడుతున్నా.. సినిమా చూస్తున్నా.. ఆఖరికి బాత్ రూమ్ లో కాలకృత్యాలు తీర్చుకుంటున్నా కూడా ఒక చేతిలో ఫోన్ ఉండాల్సిన పరిస్థితి అని చెబుతుంటారు. ఆ స్థాయిలో మనిషికి స్మార్ట్ ఫోన్ కు అనుబంధం పెరిగిపోయింది. ఈ సమయంలో ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. తండ్రి ఫోన్ రిపేర్ చేయించి ఇవ్వలేదని.. కుమారుడు దారుణానికి ఒడిగట్టాడు.

అవును... ఈ ఏడాది సంక్రాంతికి ముందు మహారాష్ట్రలో ఘోరం జరిగిపోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి స్మార్ట్ ఫోన్ కొనివ్వలేదనే కారణంతో 10వ తరగతి చదువుతున్న యువకుడు ఆత్మహత్య చేసుకోగా.. కుమారుడు చనిపోయాడన్న మనోవేదనతో తండ్రి మరణించాడు. ఈ క్రమంలో తాజాగా మధ్యప్రదేశ్ లో ఫోన్ రిపేర్ చేయించలేదని దారుణానికి ఒడిగట్టిన కొడుకు విషయం తెరపైకి వచ్చింది.మధ్యప్రదేశ్ లోని భోపాల్ లోని ఏష్బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విషాదం చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... ఆ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ఓ యువకుడు తన ఫోన్ రిపేర్ చేయించలేదని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇప్పుడు ఫోన్ రిపేర్ చేయించలేనని.. కొత్త ఫోను కొనివ్వలేనని తండ్రి చెప్పడంతో కుమారుడు ఈ చర్యకు పాల్పడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాగ్ ఫర్హత్ పరిధిలోని ఓకాఫ్ కాలనీలో సయీద్ ఖాన్ (18) ఉంటున్నాడు. 12వ తరగతి పాసైనా.. ఆర్థిక పరిస్థితుల కారణంగా డిగ్రీలో చేరని సయీద్ ఫోను నాలుగు రోజులుగా ఛార్జింగ్ కావడం లేదట. దీంతో.. ఫోన్ రిపేర్ చేయించేందుకు షాపుకు తీసుకెళ్లగా.. చాలా ఖర్చవుతుందని చెప్పాడట. ఇదే విషయాన్ని సయీద్.. తన తండ్రికి చెప్పాడు.అయితే... తన దగ్గర అంత డబ్బులు లేవని.. ఆ ఫోన్ రిపేరు చేయించలేనని.. కొత్త ఫోన్ కొనివ్వలేనని తండ్రి చెప్పారు. దీంతో.. కలత చెందిన సయీద్... ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# బాబు, పవన్ కు జోగయ్య మరో జాబు జవాబు వైట్ పేపర్!



**గుంటూరు :**ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో బహిరంగ లేఖల ప్రస్థావన వస్తే ముందుగా గుర్తుకు వచ్చే పేరు చేగొండి హరిరామజోగయ్య అని చెప్పినా అతిశయోక్తి కాదేమో. ఆ స్థాయిలో 2024 ఎన్నికలకు ముందు నుంచీ ఆయన వరుసగా లేఖలు రాస్తూనే ఉన్నారు. తొలుత టీడీపీతో జనసేన పొత్తు, ఆ సమయంలో పవన్ డిమాండ్ చేయాల్సిన సీట్ల సంఖ్య వరకూ ఆయన తన లేఖల్లో సూచించేవారు.

ఆయన సూచనలు ఏవీ జనసేన పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించకపోయినా.. జోగయ్య మాత్రం లేఖలు రాయడం ఆపడం లేదు! ఇక ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జోగయ్య ఓ లేఖ రాశారు. ఈ ఏడాది జనవరిలో సంక్రాంతి తర్వాత ఆ లేఖ విడుదల చేశారు. అందులో ప్రధానంగా కాపు రిజర్వేషన్స్ గురించి ప్రస్తావించారు.ఈ సందర్భంగా... గతంలో చంద్రబాబు కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. గతంలో తాను ఈ విషయంపై నిరాహార దీక్ష చేసినప్పుడు ఈ అంశంపై కలిసి పని చేద్దామని, దీక్ష విరమించాలని తనకు ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకోవాలని జోగయ్య లేఖలో పేర్కొన్నారు. ఈ క్రమంలో తాజాగా మరో లేఖ రాశారు.అవును... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు హరిరామ జోగయ్య తాజాగా ఓ బహిరంగ లేఖ రాశారు. ఇందులో భాగంగా... కృష్ణ, గుంటూరు జిల్లాల్లో రాజధాని పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే రూ.50,000 కోట్లు ఖర్చు చేశారని రాసుకొచ్చారు.ఇదే సమయంలో... మరో రూ.50 వేల కోట్లు ఖర్చు చేయడానికి కూడా సిద్ధం అవుతున్నారని తెలిపారు. అయితే... ఆఫీసులు, అసెంబ్లీ, మండలి, హైకోర్టు వంటి వాటికోసం ఖర్చు చేయడం మంచిదే కానీ... మిగతా వాటి సంగతి ఏమిటనేది కూడా మరింత ముఖ్యమని చెబుతూ.. పలు ప్రశ్నలు సంధించారు మాజీ హెూంమంత్రి హరిరామ జోగయ్య.ఇందులో భాగంగా... వారాహి సభలో ఉభయ గోదావరి జిల్లాలను దత్తత తీసుకుంటానని పవన్ చెప్పారని.. ఈ సందర్భంగా ఈ రెండు జిల్లాల్లోనూ అభివృద్ధికి ఏ విధమైన సౌకర్యాలు కల్పించారో చెప్పాల్సిన అవసరం ఉందని లేఖలో కోరారు జోగయ్య. ఇందులో భాగంగా.. విద్య, వైద్యం, రోడ్లు, వ్యాపారం, వ్యవసాయం, సాగు నీరు, తాగు నీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.ఏళ్ల తరబడి సమగ్ర అభివృద్ధికి నోచుకోని గోదావరి జిల్లాలకు కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ఏ అభివృద్ధి పథకాలకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని హరిరామజోగయ్య డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో.. ప్రతీ ఏటా ప్రతీ జిల్లాకు చేసిన ఖర్చులపై వైట్ పేపర్ రిలీజ్ చేస్తే ప్రజలు సంతోషిస్తారని ఆ లేఖద్వారా సీఎం, జోగయ్య కోరారు!

# 12,478 కోట్ల సామ్రాజ్యం 74కే అమ్ముకున్న బిజినెస్ మ్యాన్ కథ!



**కర్ణాటక :**ఎంత ఎత్తుకు ఎదిగామన్నది ముఖ్యం కాదు.. ఆ ఎత్తులో తమ సంపదను, గౌరవాన్ని కాపాడుకున్నామా కాదా? అన్నదే ముఖ్యం. కోట్లు అందరూ సంపాదిస్తారు. కానీ వాటిని వ్యాపార తెలివితేటలతో నిలుపుకున్న వారే సక్సెస్ ఫుల్ బిజినెస్ మ్యాన్స్ గా నిలబడుతారు. రిలయన్స్ సామ్రాజ్యాన్ని విభజించి సగం పంచుకున్న అన్నాదమ్ముల్లో అన్న ముఖేష్ అంబానీ ఇప్పుడు ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా వెలుగొందుతుండగా.. తమ్ముడు అనిల్ అంబానీ పీకల్లోతు అప్పుల్లో ఆస్తులు అమ్ముకొని సాధారణ జీవితం గడుపుతున్నారు. అనిల్ అంబానీలాగానే 12,478 కోట్ల సామ్రాజ్యం 74కే అమ్ముకున్న బిజినెస్ మ్యాన్ కథ ఇప్పుడు తెలుసుకుందాం..బవగుత్తు రఘురాం శెట్టి, లేదా బి.ఆర్.శెట్టి, ఒక సాధారణ వ్యక్తి నుండి వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి ఎదిగిన వ్యాపారవేత్త. కానీ, ఆయన ప్రస్థానం ఎంత వేగంగా సాగిందో, పతనం కూడా అంతే వేగంగా జరిగింది.- బాల్యం, ప్రారంభ జీవితం:బి.ఆర్.శెట్టి కర్ణాటకలోని ఉడిపిలో జన్మించారు. ఆయన వైద్య విద్యను అభ్యసించారు, కానీ వ్యాపార రంగంపై ఆసక్తితో 1973లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)కి వెళ్లారు. అక్కడ ఒక సాధారణ ఉద్యోగంతో తన ప్రయాణాన్ని ప్రారంభించారు.- విజయ పథం:ఎన్.ఎం.సి. హెల్త్కేర్: 1975లో, బి.ఆర్.శెట్టి ఎన్.ఎం.సి. హెల్త్కేర్ను స్థాపించారు. ఇది యుఎఇలో అతిపెద్ద ప్రైవేట్ హెల్త్కేర్ ఆపరేటర్గా ఎదిగింది. ఆయన యుఎఇ ఎక్స్ఛేంజ్ను కూడా స్థాపించారు, ఇది ఆర్థిక సేవల సంస్థ. బి.ఆర్.శెట్టి తన వ్యాపారాలను ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, ఔషధ తయారీ, ఆతిథ్యం వంటి వివిధ రంగాలకు విస్తరించారు. అది బాగా క్లిక్ అయ్యింది. ఆయన సంపద వేల కోట్ల రూపాయలకు చేరింది, దీంతో ఆయన ప్రపంచంలోని ధనవంతుల్లో ఒకరిగా నిలిచారు.- అంతే వేగంగా పతనం. .2019లో, మడ్డి వాటర్స్ అనే పెట్టుబడి పరిశోధన సంస్థ బి.ఆర్.శెట్టి కంపెనీలపై తీవ్ర ఆరోపణలు చేసింది. కంపెనీల ఆర్థిక లావాదేవీలలో అవకతవకలు ఉన్నాయని, అప్పులను దాచిపెట్టడానికి నగదు ప్రవాహాన్ని కృత్రిమంగా పెంచారని ఆరోపించింది. ఈ ఆరోపణలు ఎన్.ఎం.సి. హెల్త్కేర్ షేర్ల విలువను భారీగా తగ్గించాయి బి.ఆర్.శెట్టి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, తన వ్యాపా రాలను అతి తక్కువ ధరకు అమ్మేయవలసి వచ్చింది.బి.ఆర్.శెట్టి విజయం, పతనం వ్యాపార ప్రపంచంలో అనిశ్చితిని తెలియజేస్తుంది.

# హ్యాపీ హెూలీ అంటూ భూలక్ష్మీ ఆలయంలో అధికారిపై యాసిడ్ దాడి



**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో హెూలీ పండగ రోజున దారుణ ఘటన చోటు చేసుకుంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి గుడిలోకి వచ్చి 'హ్యాపీ హెూలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన అనంతరం ఆ దుండగుడు అక్కడ్నుంచి పరారయ్యాడు.దాడికి సంబంధించిన దృశ్యాలు ఆలయంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే నిందితుడు అక్కడ్నుంచి జారుకున్నాడు. నిందితుడు క్యాప్ తోపాటు మాస్క్ పెట్టుకోవడం గమనార్హం. నిందితుడు పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు ఎవరు? ఎందుకు దాడి చేశాడనేది తెలియాల్సి ఉంది.కాగా, యాసిడ్ దాడిలో గాయపడిన వ్యక్తి కేకలు వేస్తూ తీవ్ర వేదనను అనుభవించాడు. గాయపడిన నర్సింగ్ రావును స్థానికులు యశోదా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న సైదాబాద్ పోలీసులు ఆలయంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇది ఇలావుండగా, జగిత్యాలలో హెూలీ పండగ రోజు విషాద ఘటన చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం భావోజిపల్లి శివారులోని ఎస్సారెస్పీ కాలువలో ఈతకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. స్నేహితులతో కలిసి హెూలీ ఆడిన సాగర్ అనే వ్యక్తి ఎస్సారెస్పీ కాలువలోకి స్నానం చేసేందుకు దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండుగంటలపాటు గాలింపు చేపట్టగా సాగర్ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పొమ్మనలేక పొగ గుంటూరు మేయర్ కావటి అవుట్

**గుంటూరు :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వెల్లడించారు.కార్పొరేషన్లో తనకు తీవ్ర అవమానం ఎదురవుతోందని కావటి మనోహర్ నాయుడు అన్నారు. ఈ అవమానాలు, నిందలు, పరాభవాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎదుర్కొన్నటువంటి అవమానాలు, పరాభవాలు కార్పొరేషన్ చరిత్రలో ఏ మేయర్ గానీ, ఏ ఛైర్మన్ గానీ అనుభవించి ఉండరని వాపోయారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని



కోరుకుంటోన్నానని మనోహర్ నాయుడు చెప్పారు. పార్టీ మార్పుపైనా మనోహర్ నాయుడు తేల్చి చెప్పారు. పార్టీ మారే ప్రసక్తే లేదని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఎన్ని కష్టాలు పెట్టినా వైఎస్ జగన్తోనే ఉంటానని ప్రకటించారు.2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ పార్టీ నుంచి మేయర్ కావటి మనోహర్ నాయుడు ఎన్నికయ్యారు. ఇంకో ఏడాద కాలం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగాల్సి ఉంది. ఈలోపే ఆయన తప్పుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఆయన రాజీనామాకు ప్రధాన కారణం- కార్పొరేషన్ స్టాండంగ్ కమిటీ వ్యవహారశైలేనని చెబుతున్నారు. కొందరు వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు తెలుగుదేశం, జనసేన తీర్థం పుచ్చుకోవడం వల్ల స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు ఆ రెండు పార్టీలకే దక్కాయి. ఈ కమిటీకి మేయరే ఛైర్మన్గా వ్యవహరిస్తోన్నారని, ఆయినప్పటికీ- ఆయనకు సమాచారం ఇవ్వట్లేదని తెలుస్తోంది.అదే సమయంలో ఈ నెల 17వ తేదీన స్టాండింగ్ కమిటీ సమావేశం జరుగబోతోంది. స్టాఇందులో కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాసం తీర్మానం సైతం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. స్టాండింగ్ కమిటీలో మెజారిటీ స్థానాలు లేకపోవడం వల్ల ఈ తీర్మానం నెగ్గడం లాంఛనప్రాయమేనని, అందుకే కావటి రాజీనామా చేశారని అంటున్నారు.స్టాండింగ్ కమిటీ ఛైర్మన్గా ఈ సమావేశాన్ని ఎప్పుడు, ఎక్కడ నిర్వహించాలనే నిర్ణయాధికారం మనోహర్ నాయుడికే ఉంటుంది. ఆ ప్రొటోకాల్ను సైతం అధికారులు పాటించట్లేదని ఆయన చెప్పారు. తన ప్రమేయం లేకుండా స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేస్తోన్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు.

# ఆ మాటకొస్తే జనసేన నిర్వాహణను చూసేది ఆయనే..!!

**పిఠాపురం :**జయకేతనం పేరుతో కాకినాడ జిల్లా పిఠాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభ.. సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చేసిన ప్రసంగాలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి- భవిష్యత్ ముఖచిత్రం ఎలా ఉండబోతోందనే విషయంపై చర్చకు దారి తీసింది. కూటమి భాగస్వామి బీజేపీలో సైతం చర్చనీయాంశమౌతోంది.ఈ సభపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు.



దాదాపుగా రెండు గంటల పాటు పవన్ కల్యాణ్ ఇచ్చిన ప్రసంగం, చేసిన విమర్శలు, ఆరోపణలపై ఎదురుదాడికి దిగారు. సెటైర్లు సైతం సంధించారు. జనసేనను తెలుగు దేశం పార్టీకి బీ-టీమ్గా అభివర్ణించారు. పిఠాపురం జయకేతనం సభలో రెండు గంటల పాటు మాట్లాడారని, ఏం మాట్లాడారో ఆయనకైనా అర్థం అయివుంటుందని తాను అనుకోట్లేదని అంబటి రాంబాబు అన్నారు. 21 సీట్లు గెలుచుకుని 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించామంటూ పవన్ కల్యాణ్ సంబర పడుతున్నారని, నిజానికి- టీడీపీలో టికెట్ దక్కని వారికే జనసేన టికెట్లిచ్చిన విషయాన్ని మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు.గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు చంద్రబాబు మనుషులేనని విమర్శించారు. అసలు జనసేన నిర్వాహణను చూసేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని తేల్చి చెప్పారు అంబటి రాంబాబు. సూపర్ 6, సూపర్ 7.. పథకాలు ఏమయ్యాయో చెప్పకుండా 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించినట్లు గొప్పలు చెప్పుకొంటే సరిపోదని అన్నారు.రాజకీయాల్లోకి వచ్చి ఆరోగ్యం చెడగొట్టుకున్నాడని పవన్ కల్యాణ్ చెప్పుకోవడంలో అర్థం లేదని అంబటి అన్నారు. ఆయన ఆరోగ్యానికి ఏమైందో.. ఎందుకు పాడైందో వెల్లడించాలని అన్నారు. గతంలో హిందీని వ్యతిరేకించిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఎందుకు మద్దతు ఇస్తోన్నాడని, ఉత్తరాది అహంకారం అంటూ హూంకరించిన ఆయన ఇప్పుడు వాళ్లకు ఎందుకు సహకారిగా మారాడని ప్రశ్నించారు.పవన్ సిద్ధాంత ఎక్కడ మొదలైంది.. ఎక్కడికి వెళ్తోందనేది కనీసం ఆయనకైనా బోధపడుతోందా? అని అంబటి అన్నారు. నాలుగు బాషల్లో మాట్లాడిన పవన్ తనను తాను దక్షిణాది రాష్ట్రాల అని ప్రశ్నించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బీఆర్ఎస్ కన్నా ఎక్కువ చేస్తున్నాం భట్టి



**హైదరాబాద్ :**పదేళ్ల బీఆర్ఎస్ పాలన కన్నా కూడా తాము ఎక్కువగానే ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తు న్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని నియోజ కవర్గా లకు అభివృద్ధిని సమపాళ్లలో పంచు తున్నా మని చెప్పారు. సిరిసిల్ల, గజ్వేల్, సిద్ధిపేట నియోజకవర్గాల్లో కూడా.. బీఆర్ఎస్ కంటే ఎక్కువగానే అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ విషయంలో చర్చించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై భట్టి ప్రసంగించారు.అధికారంలోకి వచ్చిన మూడు మాసాల్లోనే రుణ మాఫీ చేశామని చెప్పారు. అక్కడక్కడ చిన్న లోపాలు ఉన్నా.. వాటిని కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అందరూ సంతోషం గానే ఉన్నారని.. ఒక్క బీఆర్ఎస్ అధినేత, ఆయన కుటుంబం మాత్రమే సంతోషంగాలేరని.. ప్రజాతీర్పు ను కూడా వారు జీర్ణించుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నది ఇప్పు డేనని ప్రజలు సైతం చెబుతున్నారని తెలిపారు.సభలో అనవసరంగా రాద్ధాంతం సృష్టిస్తున్నారని భట్టి విమర్శించారు. ప్రతి విషయాన్నీ రాజకీయం చేస్తు న్నారని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు తొలగించే ప్రయత్నం చేస్తున్నామని.. కానీ, వారు రైతులకు కష్టాలు సృష్టించేలా వ్యాఖ్యా నిస్తున్నా రని చెప్పారు. ఇలాంటి ప్రతిపక్ష నాయకులను చూసి సిగ్గుపడుతు న్నామన్నారు. ప్రజల సమస్యల కంటే కూడా.. ఎదుటి వారిని కించపరిచేలా వ్యాఖ్యానించడం.. వారి స్వలాభాల కోసం సభను వినియోగించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారని బీఆర్ ఎస్ వ్యాఖ్యానించారు.

## మద్యం ధరలు పెంపు ఏ బ్రాండ్ ఎంత

**కర్ణాటక :**మద్యం ధరలు భారీగా పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మద్యం ధరలను దాదాపు 10 నుంచి 15 శాతం పెంచనున్నట్టు సమాచారం. చీప్ లిక్కర్ మొదలుకొని మీడియం, ప్రీమియం, విదేశీ దిగుమతి మద్యం వరకు అన్ని రకాల బ్రాండ్ల మీద ధరలు పెంచటానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలు ముగిసిన తరువాత ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసే అవకాశం కనిపిస్తోంది.ధరల పెంపుఏపీలో రూ 99కే మద్యం అందుబాటులోకి వచ్చింది. తెలంగాణలోనూ ఇదే తరహాలో మద్యం కోసం పరిశీలన జరుగుతోంది. కర్ణాటక, మహారాష్ట్రలో సైతం రూ 99 కే లిక్కర్ అమ్మకాలు జరుగుతు న్నాయి. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే తరహా మద్యం అమ్మకాల పైన ప్రతిపాదనలు అందినట్లు సమాచారం. అలా చేయడం ద్వారా రాష్ట్రంలో గుడుంబా ఉత్పత్తి, విక్రయాలు, ఎన్డీపీఎల్ కేసులు కూడా తగ్గుతాయని ఎక్సైజ్ అధికారులు చెప్తున్నారు. తాజాగా మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వా నికి ప్రతిపాదనలు అందాయి. అన్ని రకాల బ్రాండ్ల ధరలు పెంచేలా అంచనాలు సిద్ధం చేసారు. ఈ పెంపు పైన ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.అధికారుల ప్రతిపాదనలుమద్యం ధరల పైన కసరత్తు చేసిన ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ 15 నుంచి 20 శాతం వరకు ధరలు పెంచవచ్చని నివేదిక రూపొందించినట్టు సమాచారం. ఇక, ఏపీలో అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ...బ్రాండెడ్ మద్యం ధరలతో సరిహద్దు ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు తగ్గినట్లు అధికారులు నివేదించారు. సరిహద్దులో ఉన్న ఒక్కో మద్యం దుకాణంలో ఏపీ ప్రజల కారణంగా నిత్యం రూ. 1.50లక్ష నుంచి రూ.2లక్షల వరకు విక్రయాలు జరిగేవి. దుకాణాలకు ఇచ్చిన లక్ష్యం లోపు వైన్స్ దుకాణాలు విక్రయాలు చేస్తే ప్రభుత్వానికి ఆయా విక్రయాల్లో 50శాతం, లక్ష్యానికి మించి విక్రయా లు చేస్తే 70శాతం ఆదాయం వచ్చింది. ఇప్పుడు ఏపీలో మారిన నిర్ణయాలతో ఆదాయానికి గండి పడింది. దీంతో, సరిహద్దు మద్యం దుకాణాల్లో విక్రయాలు పడిపోయాయి.పెరుగుదల ఎంతదీని ద్వారా రాష్ట్ర మద్యం ఆదాయం దాదాపు రూ 1000 కోట్ల మేర తగ్గినట్లు చెబుతున్నారు. ఇక, తెలంగాణ కంటే ఏపీ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రాయల్ చాలెంజ్ క్వార్టర్ రూ.210, ఫుల్ బాటిల్ రూ.840 ఉంటే, ఏపీలో క్వార్టర్ రూ.230, ఫుల్ బాటిల్ రూ.920గా ఉంది. క్వార్టర్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.80 అదనపు ధర ఉంది. త్వరలోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. క్వార్టర్‌పై రూ.20, బీరుపై రూ.10 ధర పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏ బ్రాండ్ మద్యం ధర ఏ మేర పెంచాలనే అంశం పైన వివరాలు సమర్పించారు. ఈ ధరల విషయంలో ప్రభుత్వం ఏ మేర పెంచేందుకు అనుమతి ఇస్తుందనేది స్పష్టత రావాల్సి ఉంది.



## మార్చిలోనే నిప్పుల కుంపటి.. కానీ వర్షాలు పడే ఛాన్స్!



**హైదరాబాద్ :**మార్చి నెలలోనే ఎండలు మండుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఎండలు మండిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. మార్చి రెండో వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్న తీరు ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది. నిన్న గ్రేటర్ హైదరాబాద్ లోని కూకట్పల్లిలో అత్యధికంగా 40.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం ప్రధానంగా కనిపిస్తుంది. అదే విధంగా హయత్ నగర్, మంచిర్యాల జిల్లా కాసిపేట లో కూడా 40.7ఢీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్రంలో 40 డిగ్రీలు దాటి నమోదవుతున్న ఉష్ణోగ్రతలుఆదిలాబాద్ జిల్లా బోథ్ లో 40.6డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి, తిర్యాణి, సంగారెడ్డి జిల్లా జిన్నారంలో 40.4ఢీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇటు ఆదిలాబాద్ అర్బన్ లోను, సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ లోను 40.2ఢీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజురోజుకి ఎండలు పెరుగుతున్న పరిస్థితి నేపథ్యంలో ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల వరకు భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. ఇక మార్చి నెల చివరినాటికి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక పక్క పగటిపూట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటే మరోవైపు రాత్రి చల్లని గాలులు వీస్తున్నాయి.రాష్ట్రంలో భిన్న వాతావరణంఈ వాతావరణం కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వర్షాలు కురుస్తున్నాయని అటువైపు నుంచి వస్తున్న గాలులతో పగటి పూట ఎండ, సాయంత్రం వేళ వాతావరణం చల్లగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం గాలిలో తేమ శాతం తగ్గుతుందని, ఈ వాతావరణం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్తున్నారు.

## మా జోలికొస్తే వదలం..అసదుద్దీన్ ఒవైసీకి రాజాసింగ్ మాస్ వార్నింగ్



**హైదరాబాద్:** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా తాను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని రాజాసింగ్ మండిపడ్డారు.యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్యనాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి రాజాసింగ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న హోలీ ప్రశాంతంగా జరగకూడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో వయొలెన్స్ సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేస్తున్నారని రాజాసింగ్ ఆరోపణలు చేశారు.

# 'బైరెడ్డి అంటే సిద్దార్థ్ రెడ్డి కాదు నేను' శబరి హాట్ కామెంట్స్!



**కర్నూలు :**వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తాజాగా విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వంలో కేసులు, అరెస్టుల గురించి సిద్ధార్థ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆమె ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులను వెల్లడించారు. ఈ సందర్భంగా బైరెడ్డి అంటే సిద్ధార్థ్ రెడ్డి కాదు నేనే అంటూ శబరి హాట్ కామెంట్స్ చేశారు.అవును... బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ... తాము ఏమి అభివృద్ధి చేశామో చర్చించడానికి తాను సిద్ధమని.. మరి, సిద్ధార్థ రెడ్డి కూడా సిద్ధమేనా అని శబరి సవాల్ విసిరారు. చాలా రోజులుగా సోషల్ మీడియాలో వ్యూస్ రావడం లేదని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.వాస్తవానికి ఇప్పుడు కేసులు, అరెస్టుల గురించి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతున్నారని.. కానీ.. అక్క అని చూడకుండా తనపై కేసులు పెట్టించారని.. మా కార్యకర్తలపై దాడులు చేయించారని.. ఏనాడూ బయటకు రాని మా అమ్మపైనా వ్యక్తిగత విమర్శలు చేశారని.. తల్లి, చెల్లి విషయంలో జగన్ ఏమి చేశారో.. ఇక్కడా అదే చేశారని ఎంపీ శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు.సిద్ధార్థ రెడ్డికి కార్యకర్తల గురించి మాట్లాడే హక్కు లేదని.. తొమ్మిది నెలలుగా అతడు ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా... జగన్ మళ్లీ రావాలని అంటున్న సిద్ధార్థ రెడ్డి... కల్తీ మద్యం, గంజాయి మళ్లీ రావడం కోసం జగన్ రావాలనుకుంటున్నారా అని నిలదీశారు. ఈ సందర్భంగా... సిద్ధార్థ రెడ్డిపై సెటైర్లు వేశారు శబరి. ఇందులో భాగంగా... సిద్ధార్థ రెడ్డి స్క్రిప్ట్ బాగా చదువుతారని.. సినిమాల్లో ట్రై చేసుకుంటే చాలా బెటరని ఉచిత సలహా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలోని "ఆడుదాం ఆంధ్ర"లో అవినీతి బయటకు వస్తుందని.. శిక్ష తప్పదని శబరి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో స్కూలు పిల్లలకు సైతం డ్రగ్స్ అందుబాటులోకి తెచ్చారని ఆమె ఫైరయ్యారు.ఈ సందర్భంగా కర్నూలులో హత్యకు గురైన సంజన్న కుటుంబాన్ని ఎంపీ శబరి పరామర్శించారు. ఈ సందర్భంగా... భావోద్వేగంతో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు.

# కర్నూలులో ఫ్యాక్షన్ పాలిటిక్స్.. టీడీపీ నేత హత్య

**కర్నూలు :**కర్నూలు జిల్లాలో మళ్లీ ఫ్యాక్షన్ పురుడు పోసుకుంది. రాజకీయ హత్యలకు ఒకప్పుడు కేంద్రంగా మారిన కర్నూలు జిల్లాలో తాజాగా మరో హత్య జరిగింది. శనివారం ఉదయం.. ఇంటి నుంచి బయటకు వచ్చిన టీడీపీ నాయకుడిని కొందరు గుర్తు తెలియని దుండగులు.. నడిరోడ్డుపై వేట కొడవళ్లతో దారుణంగా హత్య చేశారు. ఈ దృశ్యాన్ని చూస్తున్న వారు.. కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.ఏం జరిగింది?కర్నూలు జిల్లా శరీన్‌నగర్‌లో టీడీపీ నేత సంజన్నను కొందరు వ్యక్తులు.. వేట కొడవళ్లతో నరికి చంపారు. శనివారం ఉదయం టిఫిన్ చేసేందుకు తన ఇద్దరు అనుచరులతో సంజన్న బయటకు వచ్చారు. సమీపంలోని ఓ హోటల్‌కు చేరుకునేందుకు రోడ్డు దాటుతున్న సమయంలో నాలుగు బైకులపై వచ్చిన 8 మంది వ్యక్తులు ఆయనను అడ్డుకున్నారు. తొలుత బైక్‌తో ఢీ కొట్టారు. దీంతో రోడ్డుపై పడిపోయిన



ఆయనను విచక్షణా రహితంగా వేట కొడవళ్లతో పొడిచి చంపారు.ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు సంజన్న వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. గతంలో కార్పొరేటర్‌గా పనిచేసిన ఆయన రాజకీయ విభేదాలకు దూరంగా ఉంటారన్న పేరుంది. అయితే.. వైసీపీ నుంచి బయటకు వచ్చాక.. ఆ పార్టీ నేతల నుంచి పలు మార్లు తన భర్తకు బెదిరింపులు వచ్చాయని సంజన్న భార్య ఆరోపిస్తున్నారు. సంజన్న మృతదేహాన్ని కర్నూలు జీజీహెచ్‌కు తరలించిన పోలీసులు.. అన్ని కోణాల్లోనూ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మాకు సంబంధం లేదు!సంజన్న హత్య జరిగిన వెంటనే స్థానిక వైసీపీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు., తమ పార్టీ నాయకులకు సంజన్నహత్యతో సంబంధం లేదని స్పష్టం చేసింది. ఆయన పార్టీ నుంచి వెళ్లిపోయి ఏడాది పైనే అయిపోయిందని.. తమకు, ఆయనతో ఎలాంటి విభేదాలు లేవని పేర్కొంది. కొందరు టీడీపీ నాయకులు సంజన్నపై కక్ష పెంచుకున్నారని.. వారే ఈ హత్యను చేయించి ఉంటారని ప్రకటనలో పేర్కొనడం గమనార్హం.

# పడవ నడిపే కుటుంబానికి రూ.12.8 కోట్ల ఐటీ నోటీసు!



**అరైల్ :**ఎక్కడ పన్ను పీకాలో 'నిర్మలమ్మ'కు తెలిసినట్టుగా ఇంకెవరికీ తెలియదని ఎంతో మంది నేతలు, సోషల్ మీడియాలో నెటిజన్లు ఆరోపణలు చేస్తూనే ఉంటారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక జీఎస్టీ, ఐటీ సహా అన్ని పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.. దేశంలోనూ, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వాటి విషయంలో ఈ పన్ను ఖచ్చితంగా చెల్లించేలా పకడ్బందీగా రూపొందించారు. అందుకే డొనాల్డ్ ట్రంప్ సైతం.. భారత్ లోనే పన్నులు అధికం అంటూ ఆరోపణలు గుప్పించారు. ఇటీవల యూపీసీఎం యోగి సైతం కుంభమేళాలో పడవ నడిపి రూ.30 కోట్లు సంపాదించిన ఓ పడవ నడిపే కుటుంబంపై గొప్పగా చెప్పుకున్నాడు. కానీ రాష్ట్ర బీజేపీ సీఎం ఇలా చెప్పాడో లేదో.. కేంద్రంలోని బీజేపీ ఆర్థిక మంత్రి అలా పన్ను నోటీసులు పంపి షాక్ ఇచ్చారు.ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో ఒక బోట్ల కుటుంబం అద్భుతమైన ఆదాయం పొందింది. కేవలం 45 రోజుల్లోనే వారు ఏకంగా రూ. 30 కోట్లు సంపాదించడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో వెల్లడించడంతో ఈ వార్త సంచలనం సృష్టించింది.అరైల్ గ్రామానికి చెందిన బోట్‌మ్యాన్ పింటూ మహ్రా కుటుంబం కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమం వద్ద దాదాపు 130 బోట్లను నడిపారు. నెలన్నర కాలంలో వారు సుమారు రూ. 30 కోట్ల ఆదాయాన్ని ఆర్జించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే ఈ అనూహ్యమైన సంపాదన తర్వాత పింటూ మహ్రా కుటుంబానికి ఆదాయపన్ను శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం వారికి రూ. 12.8 కోట్లు పన్ను చెల్లించాలని నోటీసులు జారీ చేసింది. దీంతో ఆ కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉంది.ఈ విషయంపై సెబీ రీసెర్చ్ అనలిస్ట్ ఏకే మంధన్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందించారు. బోట్‌మ్యాన్ పింటూ డబ్బు సంపాదించినప్పటికీ ఇప్పుడు ఆయన ఆనందం కోల్పోయారని అన్నారు. కుంభమేళాలో అధిక రద్దీ ఉండటం వల్ల ఒక్కో ట్రిప్‌కు రూ. 1000 వచ్చిందని, ఇది వారికి బాగా లాభదాయకంగా మారిందని తెలిపారు.గతంలో ఒక్కో ట్రిప్‌కు కేవలం రూ. 500 మాత్రమే వచ్చేదని, అది కూడా రోజుకు ఒకటి లేదా రెండు ట్రిప్పులు మాత్రమే ఉండేవని మంధన్ గుర్తు చేశారు. కుంభమేళా కారణంగా పింటూ మంచి సంపాదన పొందినప్పటికీ, తర్వాత ఎదురైన పరిస్థితులు వారిని షాక్‌కు గురి చేశాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆదాయపు పన్ను శాఖ 1961లోని ఐటీ చట్టంలోని సెక్షన్లు 4, 68 కింద ఈ నోటీసు జారీ చేసిందని మంధన్ వెల్లడించారు. పన్ను శ్లాబ్‌ల గురించి అవగాహన లేని ఒక సామాన్యుడు ఇప్పుడు భారీ మొత్తంలో పన్ను కట్టాల్సి రావడం బాధాకరమని ఆయన అభిప్రా యపడ్డారు. ఒకప్పుడు నెలకు రూ. 15 వేలు సంపాదించడానికి కూడా కష్టపడిన పింటూ కుటుంబం ఇప్పుడు ఒకే ఏడాదిలో రూ. 12.8 కోట్ల పన్ను కట్టాల్సి రావడం నిజంగా కష్టమైన విషయమని ఆయన అన్నారు.దీంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పన్ను తీరుపై మరోసారి వార్తల్లో నిలిచింది. ఎవరినీ వదలకుండా పన్నులు వేయడం సరైనదా? కాదా? అన్న దానిపై పలువురు చేస్తున్నారు.

# అసదుద్దీన్ మెంటల్.. దేశం నుంచి తరుముతాం

## : రాజా సింగ్

**హైదరాబాద్ :**హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై బీజేపీ నాయకుడు, ఘోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలపై నోరు పారేసుకుంటున్నాడని, ఆయన నోరును ఫినాయిల్‌తో శుద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము తెలంగాణలో అధికారంలోకి వస్తే.. ఒవైసీని ఈ దేశం నుంచి తరిమేస్తామని రాజా సింగ్ వ్యాఖ్యానించారు. ఎక్కడకోపోయి.. పార్టీ పెట్టుకోవాల్సి వస్తుం దన్నారు.లేకపోతే.. బీజేపీ పెద్దల కాళ్లకు మొక్కి.. కాషాయ కండువా కప్పుకొనే పరిస్థితిని తీసుకువస్తామని రాజా సింగ్ చెప్పారు. "తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా



చేస్తాం. కాదంటే.. బీజేపీలో చేరి.. బీజేపీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకుంటానని అసదుద్దీన్ మా పెద్దల కాళ్లు పట్టుకుంటారు. ఆ రోజు త్వరలోనే ఉంది" అని రాజా విమర్శించారు. ముస్లింలను బుజ్జగించేందుకు ఏవో పిల్ల రాజకీయాలు, పిచ్చి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌లో లొల్లి పెట్టి.. ఏవో విద్వేషాలు సృష్టించేందుకు అసదుద్దీన్ ప్రయత్నిస్తు న్నారని రాజా సింగ్ మండిపడ్డారు. అయితే.. ఈ ఆటలు సాగనివ్వబోమన్నారు. అసదుద్దీన్ మైండ్ ఖరాబు అయిందని.. ఆయన పాత మిత్రుడు(కేసీఆర్) ఓడిపోవడంతో మెంటలెక్కిందన్నారు. అందుకే కొత్త మిత్రుడి చెంతకు చేరిపోయారని వ్యాఖ్యానించారు. "అయ్యా కొత్త మిత్రుడు గారు(రేవంత్‌రెడ్డి) మీ నాయకుడికి.. మైండ్ పోయింది.. ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించండి" అని రాజా సింగ్ వ్యాఖ్యానించారు.

# జాతీయస్థాయి వ్యాసరచన పోటీలో రాణించిన సిద్దిపేట విద్యార్థిని




**సిద్దిపేట జిల్లా :** విద్యా భారతి సంస్కృతి శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాసరచన పోటీలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థిని లక్ష్మీ హంసిని ప్రథమ స్థానంలో నిలిచిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతుకు నరేష్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో లక్ష్మీ హంసినిని అభినందించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణతో అన్ని పోటీలలో రాణించవచ్చుని 5వ తరగతి విద్యార్థిని లక్ష్మీహంసిని నిరుపించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ



**తంగళ్ళపల్లి మార్చి15:**చిన్న లింగాపూర్, దాచారం కాలువలని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు. ఎల్ఎం 4, ఎల్ఎం 5 కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చూపిన కేకే మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లెళ్ళ గ్రామ చెరువులోకి వచ్చే సాగునీటి కాలువను మరియు దాచరం మీదుగా చినలింగాపూర్ పరిసర గ్రామాలకు వచ్చే కాలువలను రైతులతో కలిసి సందర్శించిన కాంగ్రెస్ నాయకులు. ఎల్ఎం 4, ఎల్ 5 కాలువల ద్వారా పలు గ్రామాలకు సాగు అందివ్వడానికి కృషి చేసిన కేకే ,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కవ్వం పల్లి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు,నాయకులు 11/6 ఎల్ఎం కాలువ శాశ్వత పరిష్కారం ద్వారా లక్ష్మీపురం గ్రామం వరకు నిర్మాణం పూర్తిచేసి అన్నదాతలకు అండ గా ఉండేందుకు ప్రభుత్వ పెద్దలు కృషి చేస్తున్నారు. కాలువ నిర్మాణం కోసం ల్యాండ్ అక్వజేషన్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించే దిశగా కేకే మహేందర్ రెడ్డి కృషి చేస్తున్నారు. తమ గ్రామాలకు సాగు నీరు రావాలని రాత్రింబవళ్ళు కష్టపడి కేసుల పాలైన వివిధ గ్రామాల రైతులకు అండగా ఉంటామన్నారు. ప్రజా పాలనలో అన్నదాతలు బాధపడితే చూస్తూ ఊరుకోం వారికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కమిటీ అధ్యక్షులు,డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు ,జిల్లా కాంగ్రెస్ నాయకుల తో పాటు జిల్లెళ్ల, చినలింగాపూర్,రామచంద్రపురం రైతులు పాల్గొన్నారు.

# నేరెళ్ళలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు




**తంగళ్ళపల్లి మార్చి 15 :**సిరిసిల్ల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం పాల్గొన్న ప్రజాప్రతినిధులు ,అధికారులుదపశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి. పశువులకు ఇచ్చే వాక్సినేషన్ ను సకాలంలో ఇప్పించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్న ప్రజా ప్రతినిదులు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,డైరెక్టర్ లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ,నాయకులు పాల్గొన్నారు.

# మాన్యవార్ కాన్షిరం జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి మార్చి 15 :**ఈరోజు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ తంగళ్ళపల్లి మండల కార్యాలయం లో మాన్యవార్ కాన్షిరం జయంతి కార్యక్రమం మండల అధ్యక్షుడు శ్రీ సవనపల్లి బాలయ్య గారి అధ్యక్షతన జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ భారతదేశ బహుజన రాజకీయ వైతాళికుడు కాన్షీరం గారు భారతదేశ రాజకీయాలలో బహుజన రాజ్యస్థాపనకు అహర్నిశలు కృషి చేసినాడు బీసీ లకు మండల కమిషన్ అమలు చేయుటకు ఢిల్లీ జెంతర్మంతర్ వద్ద దీక్ష ఫలితమే ఈనాటి బీసీ ల రిజర్వేషన్లు ఆయన ఆశయ మగు బహుజన రాజ్య స్థాపనకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అహర్నిశలు పోరాడుతుంది అని తెలిపినారు ఇట్టి కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్యాల లక్ష్మణ్ చేదల రాకేష్ మునిగే శంకర్ సగ్గుపట్ల నరేష్ అక్కేనపల్లి కృష్ణభగవాన్ ఎడ్ల రవి కోలాపురం సురేష్ మల్లరపు నరేష్ ఎడ్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో సుభాషిని సన్మానించిన ప్రగతి గ్రామ సమైక్య

## మండల మహిళా ఉద్యోగులు పంచాయతీ సెక్రటరీ లకు సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15:** కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం మండల కార్యాలయం లో ఎంపీడీవో సుభాషిని ని సన్మానించిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమైక్య వివో ఏ పద్మ సమైక్య సభ్యులు. మహిళ దినోత్సవం పురస్కరించుకొని నూతనంగా చుంచుపల్లి మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సుభాషిని మర్యాదపూర్వకం గా కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా శాలువాతో సన్మానించి ప్రగతి గ్రామ సమాఖ్య మెమొండోను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వివో ఏ పద్మ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రగతి గ్రామ సమైక్య ద్వారా ఘనంగా నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈ సంవత్సరము మార్చి 11 తారీకు సింగరేణి కమిటీ గౌతమ్ పూర్ నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఎంపీడీవో సుభాషిని ఆహ్వానించామని పనిఉండడం వల్ల వారు రాలేక పోయారని నేడు వారి కార్యాలయానికి వచ్చి ఎంపీడీవోని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న



మహిళ ఉద్యోగులను పంచాయతీల మహిళ సెక్రటరీలను ఎంపీపీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అందరికీ ప్రగతి గ్రామ సమైక్య మెమొండోను అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సుభాషిని మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలకు రాలేకపోయానాని ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కార్యక్రమాన్ని చూశానని చాలా బాగా నిర్వహించారని అన్నారు. మహిళ లు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని మహిళ లు ఎక్కడ తక్కువ లేకుండా మగవారితో సమాన ంగా అన్ని రంగాలలో ఉన్నారని వారన్నారు .ఈ సందర్భంగా ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ వారి బృందాన్ని అభినందించిన ఎంపీడీవో. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రామ సమైక్య వివో ఏ పద్మ సభ్యులు సుమా లావణ్య మల్లేశ్వరి గౌతమ్ పూర్ పంచాయతి సెక్రటరీ షర్మిల తదితర పంచాయతీల సెక్రటరీలు మండల కార్యాలయం మహిళా ఉద్యోగులు శ్రీమతి ఐ.కృష్ణవేణి సూపర్డెంట్ కుమారి ,జి కృష్ణవేణి జూనియర్ అసిస్టెంట్ ,శ్రీమతి పి పావని జూనియర్ అసిస్టెంట్, శ్రీమతి కె .అంబికా దేవి టైపిస్ట్ ,శ్రీమతి ఎస్ జయ,ఆఫీస్ సబార్డినేట్ ,శ్రీమతి డి అనూష కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు

# అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ఆన్లైన్ గేమ్స్ ని ప్రోత్సహించిన కఠిన శిక్షలు తప్పవు.ఎస్పీ మహేష్ గిటే

**రాజన్న సిరిసిల్ల:**ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స లను ప్రమోట్ (ప్రోత్సాహించే) వారి సమాచారం అందించాలి. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటు న్నారని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ మెరకు జిల్లా ఎస్పీ శనివారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని,ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుఎన్సర్లు పై,వ్యక్తులపై కేసులు నమోదు కావడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని,బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు .ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువతఅప్రమత్తంగా ఉండి,ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు



తీసుకోవడం జరుగుతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ ,ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# రాజక్కపేట గ్రామంలో ఎరుకల వాడకు వాటర్ సమస్య తీవ్రంగా ఉంది..

**గ్రామపంచాయతీ సెక్రటరీ పట్టించుకోని వైనం....**
**ఎంపీడీవో ఆఫీస్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది.,**
**అధికారులు పట్టించుకోకుంటే ఈ సమస్యకు పరిష్కారం తీరేదిలా..?**
**ప్రజల కోసం న్యాయం చేయని ప్రభుత్వాలు ఎందుకు... అంటున్న ప్రజలు...**

**సిద్దిపేట జిల్లా** సిద్దిపేట : సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామము ఎరుకల వాడకు గత 20 రోజుల నుంచి వాటర్ సమస్య తీవ్రంగా ఉంది. ఈ మధ్యకాలంలో నల్ల వాటర్ కి మోటార్లు బిగించడం వల్ల నల్లా నీళ్లు రావడం లేదు. దానితో నీటి సమస్య మరింత కొరతగా ఉంది. ఇదే సమస్యని విలేజ్ సెక్రెటరీ వరకు తీసుకువెళ్తే వాళ్లు గ్రామ సిబ్బంది అయినా సెక్రెటరీ వస్తున్నారు వెళ్తున్నారు తప్ప.. ఆ వాటర్ సమస్యకి ఎలాంటి పరిష్కారం చూపించడం లేదు. ఈ సమస్య తీరేంతవరకు కనీసం గ్రామపంచాయతీ సంబంధిం చిన ఒక



వాటర్ ట్యాంకర్ వాడుకు ఆరేంజ్ చేయమన్నా కూడా వాళ్ళు ఎలాంటి ప్రయత్నం కూడా చేయడం లేదు చాలా నిర్లక్ష్యం గా మాట్లాడుతున్నారు. మా యొక్క వాడకి కనీసం ఒక బోరు గాని ఒక వాటర్ ట్యాంక్ గాని ఎలాంటి అవకాశం లేదు అంటున్న ఎరుకల వాడ ప్రజలు. ఈ నీటి సమస్య వల్ల మేము నీళ్ల కోసం పొలం వద్దకు బాయిలు వద్దకు వెళ్లి నీళ్లు తీసుకో రావడం జరుగుతుంది. గ్రామ సిబ్బంది, గ్రామ సెక్రెటరీ వాళ్లు ఈ నల్లలకి మోటర్లు బిగించిన మోటార్లను తీసుకుపోవడం లేదు. వాళ్ళ



మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాజకీయ పోతుబలం లేక ముడుపులే ఏమైనా అందుతున్నాయే మో...? ఈ మధ్యనే ఈ నీటి సమస్యను దుబ్బాక ఎంపీడీవో కి కూడా చెప్పటం జరిగింది. కానీ వారి నుంచి కూడా ఎలాంటి స్పందన లేదు ఈ నీటి సమస్యతో ఇక్కడున్న కుటుంబాలు మరి యు తీ వ్రం గా ఇ బ్బం ది పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# దేశ స్వాతంత్ర కోసం పోరాడి ప్రాణాలర్పించిన యువకిశోరాల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

## డీ వై ఎఫ్ ఐ ఎస్ఎఫ్ఐ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15:**కొత్తగూడెం దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులో తన ప్రాణాన్ని ఉరి కొయ్యను ముద్దాడి వదిలిన భగత్ సింగ్ ఇంకా అతని మిత్రులు రాజ్ గురు, సూక్ దేవ్ వంటి యువకిషిరాలను స్మరించుకుంటూ వారి వర్ధంతి సభలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ ఉన్నామని వాటిలో విద్యార్థులు యువకులు భాగస్వాములు కావాలని జిల్లా కార్యదర్శులు కాళంగి హరికృష్ణ భయ్యా అభిమన్యు పిలుపుని చ్చారు. కొత్తగూడెం మంచి కంటి భవన్లో వర్ధంతి సభల గోడపత్రి కలను స్థానిక మంచి కంటి భవన్లో ఆవిష్కరించారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ,నేటి యువత కూడా భారత దేశ స్వతం త్ర పోరాట స్ఫూర్తిని వారిలో ఇముడ్చుకొని, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులు కావాలని , మత్తు



పదార్థాలకు దూరంగా ఉండాలని,మహిళలను కాపాడుకోవాలనీ,ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికడుతూ , అందరికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పన కై నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ పోరాటంలో యువత విద్యార్థులు భాగస్వాములు కావాలని,కోరారు. భారతదేశ స్వతంత్ర పోరాటంలో అసువులు బాసినవారి స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేస్తూ వర్ధంతి సభలను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని,ఈ నెల 15వ తారీకు నుండి 23వ తారీకు వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో చైతన్య సదస్సుల రూపంలో వారి వర్ధంతి సభలు జరుపుతున్నామని,అలాగే 23వ తారీఖున జిల్లా కేం ద్రంలో కాగడాల ప్రదర్శన భారీఎత్తున నిర్వహించడం జరుగుతుందని,అన్ని మండల కేంద్రాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,కావున భారతదేశ లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కే జరుగుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో దేశభక్తులు అందరూ అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో,డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షులు లిక్కి బాలరాజు,మందనాగకృష్ణ,ఎస్ఎఫ్ఐజిల్లాఉపాధ్యక్షులు రాం చరణ్,డివైఎఫ్ఐజిల్లానాయకులుసుధీర్,కుమార్,శశి పాల్గొన్నారు.

# తాడూరు ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ టెక్నాలజీ తో బోధన క్లాసులు ప్రారంభం

**తంగళ్ళపల్లి మార్చి 15:** ఎంపీపీఎస్ తాడూరు ప్రాథమికపాఠశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ సహాయంతో విద్యార్థు లకు కంప్యూటర్ తరగతుల బోధన ప్రారంభి ంచడం జరింగింది అని తెలిపారు. చదువులో వెనుకబడిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వారి సామర్థ్యాల ఆధారంగా నేర్చుకోవ డానికి ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ కంప్యూటర్ క్లాసులు ఎంతగానో తోడ్పడతాయి అని అన్నారు. ఈ కార్య క్రమాన్ని జడ్పీహెచ్ఎస్ తాడూరు ప్రధానోపాధ్యా యులు బూర రవీందర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం పీ పీ ఎస్ తాడూర్ ఉపాధ్యా యులు విద్యార్థులు తల్లితండ్రుల పాల్గొన్నారు.





న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# డీకే అరుణ మహబూబ్ నగర్ ఎంపీ అవగాహన రాహిత్య మాటలు..

**అగ్రవర్ణ వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలలో కలపాలని పార్లమెంటులో ప్రస్తావించడం సిగ్గుమాలిన శర్యగా అభివర్ణించారు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15.** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి నేటి వరకు ఆదివాసీల జీవన మనుగడ హక్కులు చట్టాలు అస్తిత్వం నానాటికి నెట్ట వేయబడుతునాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే విధానాల వలన రాజకీయ కుట్రల వలన ఆదివాసి ప్రాంతాలకు భవిష్యత్తులో రక్షణ లేదనేది తేలిపోయిందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు
కొత్తగూడెం భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ భూభాగం మన రాష్ట్రంలో 17,353 చదరపు కిలోమీటర్లు ఉండగా గోండు కోయ కోలం పర్ధాన్ తోటి మన్నెవార్ నాయక పోడు కొండ రెడ్డి చెంచు గొత్తే కోయ లాంటి ఆదిమ తెగలు దట్టమైన అడవుల కేంద్రంగా గోదావరి నది మరియు దాని ఉపనదులు ప్రాణహిత పెనుగంగా కిన్నెరసాని లాంటి పరివాహ ప్రాంతాలలో అడవి ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నారని రాష్ట్రంలో సుమారు పది లక్షల జనాభా గల ఆదివాసీలు విద్యా వైద్య మౌలిక సదుపాయాల కల్పన కరువై జీవిస్తున్నారని చరిత్మకంగా చూస్తే హైదరాబాద్ పూర్వ రాష్ట్రంలో గోండు రాజ్య స్థాపన కోసం 1836 సంవత్సరంలో నిర్మల్ గడ్డపై రాంజీ గోండుతో సహా 1000 మంది గోండులను ఉరి తీయ బడ్డ పోరాటం ఆదివాసులదని జెల్ జంగిల్ జమీన్ కోసం 1940 సంవత్సరం లో జోడేఘాట్ కొండల్లో కొమరం భీం తిరుగుబాటు 1942 సంవత్సరంలో దమ్మపేట అడవుల్లో సోయం గంగులు పోరాట ఫలితంగా ఇంకా దేశంలో అనేక ఆదివాసి తిరుగుబాటు పోరాట ఫలితంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్లో పొందపరచడం జరిగిందని అన్నారు ఇలాంటి చరిత్ర గల పోరాటం ఆదివాసులకు ఉంటే మైదాన ప్రాంతాలలో సంపన్నులుగా ఉన్నటువంటి ఓసి/బిసి బోయ వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలలో చేర్చాలని పార్లమెంటు సాక్షిగా డీకే అరుణ మాట్లాడడం సిగ్గుమాలిన చర్య గా అభివందించారు వాల్మీకి బోయలు ఆదివాసుల కోసం ఏం పోరాటం చేశారో ఏ పోరాట చరిత్ర ఉందో ఆదివాసులకు డీకే అరుణ సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని ఇలాంటి పుండా కోరు మాటలు భవిష్యత్తులో మాట్లాడొద్దని హెచ్చరించారు నీకు అంత ఉబలాటం ఉంటే నీ కులంలో చేర్చుకోవచ్చని హితవు పలికారు..

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర ప్రభుత్వ కార్యక్రమంలో

## పాల్గొన్న స్థానిక సర్పంచ్ స్థానిక ఎంపీటీసీ





**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15:** పురుషోత్త పట్నం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పాల్గొని అధికారు లు మరియు స్కూల్ పిల్లలతో కలిసి మానవహారం లా ఏర్పడి స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర గురించి ప్రతిజ్ఞ చేసి అనంతరం ర్యాలీగా బయలుదేరి ప్లాస్టిక్ కవర్ వాడకు ప్రాణాలు తీయకు ,ప్లాస్టిక్ కవర్ వద్దు కాటన్ సంచి ముద్దు, ప్లాస్టిక్ నిషేధిద్దాం ప్రపంచాన్ని సంరక్షిద్దాం, చెత్త ఉంటె పెంట తీసేస్తే పంట,రోడ్లపై చెత్త వేయకు పర్యావరణాన్ని పాడు చేయకు,వంటి నినాదాలతో పురుషోత్తపట్నంలో అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ కార్యాలయాలైన గ్రామ పంచాయతీ ఆఫీస్,అంగన్వాడీ పరిసర ప్రాంతాలు పురుషోత్త పట్నంలోని ఎంపీపీ స్కూల్ పరిసరప్రాంతాలలో చెత్తను తొలగిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధా ఆదినారా యణ,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,స్కూల్ మాస్టర్ బద్ది ప్రసాద్, వెంకటరమణ,మరియు అంగన్వాడి ఆశా, వెలుగు, హెల్త్ డిపార్ట్మెంట్లవారు మరియు స్థానిక ప్రజలుఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ట్రంపు దురంకార చర్యలు నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం పిడిఎస్ యు పి వై ఎల్



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 15:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతీయులపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాడని భారత పౌరులను అవమానపరిచే విధంగా అమెరికా నుండి విమానంలో కాళ్లు చేతులు కట్టేసి తీసుకువచ్చి దింపడాన్ని నిరసిస్తూ ప్రగతి శీల యువజన సంఘం (పి వై ఎల్)ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. రైటర్ బస్తీలోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం నుండి ప్రదర్శన వెళ్లి డ్రోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.అనంతరం పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ప్రణయ్ లు మాట్లాడుతూ అమెరికాలో ఉపాధి కోసం పోయి ఉంటున్న భారతీయులని ఎన్నికలలో సపోర్టు చేయలేదని నేపంతో వారిని నిర్దాక్షిణంగా భారతదేశానికి నిర్బంధించి తోలిపోవడాన్ని పి వై ఎల్ తీవ్రంగా ఖండిస్తుంది. భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీసం ఈ ఘటనను ఖండించకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. భారతదేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇతర దేశాలకు వెళ్లి పనిచేస్తున్న వారిని వారి సేవలను ఉపయోగించుకొని ఇప్పుడు ఎన్నికలలో సపోర్ట్ చేయడం లేదని వారిని బయటికి వెళ్లగొట్టారు. అమెరికా అభివృద్ధిలో భారతీయుల పాత్ర చాలా ఉందని అవన్నీ కూడా మరిచిపోయి ఎన్నికల అహంకారంతో ఈ చర్యలకు పాల్పడుతు న్నారని వారన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ఈ చర్యలను ఖండించలేదు కనీసం వచ్చినవారికి ఉపాధి అవకాశాలు ఇక్కడైన కల్పిద్దామని జ్ఞానం కూడా వీళ్లకు లేదని వారన్నారు. ట్రంప్ దురాహంకార చర్యలని ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావు లు ఖండించాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా ఈ చర్యలను ప్రశ్నించాలని ఖండించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింత నరసింహారావు, పర్శిక రవి,ఉపాధ్యక్షులు ముసలి సతీష్ ,రావూరు ఉపేందర్ రావు, సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, వాంకుడోత్ మోతిలాల్, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణయ్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు అట్టికం శేఖర్, తాటి రమేష్ ,బర్ల రామకృష్ణ, రామ్ చరణ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మిదేవిపల్లి మండలం మైలారంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ,.శ్రీ ఎనుముల.రేవంత్ రెడ్డి

**మరియు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రివర్యులు గౌ,,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరి ఆద్వర్యంలో పాలాభిషేకం**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15:**లక్ష్మీదేవిపల్లి మండలం, మైలారం గ్రామాన్ని ప్రజాపాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మోడల్ విలేజ్ గా, పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసిన శుభసందర్భంగా మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రివర్యులు గౌ,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయు కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము.చౌదరిగారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మైలారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో తూము.చౌదరిగారు మాట్లాడుతూ ఈదేశంలో, రాష్ట్రంలో, నిరుపేద,దళిత, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ వర్గాల కు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లిలా అదరిస్తుందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌ,,శ్రీ రేవంత్ రెడ్డిగారు,తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి వర్యులు గౌ,,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వ ములో ముందంజలో ఉందన్నారు,10 ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారినప్పటికీ అహోరాత్రులు కష్టపడి, నిద్రాహా రాలుమాని సంపదను సృష్టించి హామీ ఇచ్చిన గ్యారింటీలతో పాటు అనేక ఆర్థిక కార్యక్రమాలు చేసిపెట్టడానికే ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం సదా సిద్ధంగా ఉందన్నారు
.ఇంకా ఈ మండలంలో, నియోజకవర్గంలో, అర్హతలు ఉండి లబ్ధి పొందని వారు ఉంటే ఖచ్చితంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పి సి సి సభ్యులు నాగ సీతారాములు, పి ఏ సి ఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి.జగన్, పెదబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్,జిల్లా మైనార్టీ కార్య దర్శి గౌస్, వజ్జరాజు, దేవరగట్ల. ప్రసాద్ , వడ్డెం. సతీష్, పరమేష్

# కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మల్టీ జోన్ ఒకటి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి కామెంట్స్

**పోలీసులకు సిఆర్పిఎఫ్ అధికారులకు ఓ మంచి రోజు**
**మావోయిస్టు పార్టీని సిద్ధాంతాలని వీడి చతిస్గఢ్ బీజాపూర్ జిల్లాకు చెందిన 64 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15:**కొత్తగూడెం లో సరెండర్ అయిన48 మంది పురుషులు 16 మంది మహిళలు మొత్తం 64 మందిజన జీవన ప్రవంతిలో కలుస్తున్నరు
జిల్లా పోలీసులకు సిఆర్పిఎఫ్ అధికారులు సంయుక్తంగా ప్రజలతో మమేకమై ప్రజల నోపించి ప్రభుత్వ విధానాలు చేరే విధంగా చేసిన పోలీసు అధికారులను అభినందించారు.లొంగిపోయిన మావోయిస్టులకు రూ..25వేల నగదు అందజేత ప్రశాంత జీవనం గడపడానికి వ్యవసాయ. ఉద్యోగం ఉపాధి.బిజినెస్ చేసుకోవడానికి చేయూతనిస్తాం కుటుంబ సభ్యులతో ప్రశాంతం గడిపేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తాం సహకారం అందిస్తాం ప్రభుత్వం తరుపున 25 వేల నగదును ఏసియం సభ్యులు.దేవా.ఊంగాలకు నగదు అందజేతభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ నామా నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా

**కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగినది**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 15:**లక్ష్మీదేవి పల్లి మండలం లో ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ కుమార్ మైనార్టీ అధ్యక్షులు ఎగ్బాల్ పాషా ఎస్సీ సెల్ అధ్యక్షులు తుంపిరి ప్రసాద్ మాజీ సర్పంచులు కోరం చంద్రశేఖర్ తాడూరి రజాక్ మాజీ వార్డ్ సభ్యులు శ్రీకాంత్ నాయక్ మెరుపు రమేష్ ఎర్రబడి శ్రీను చిన్న గోనె సురేష్ కోట రాంబాబు రసూల్ మరియు బిఆర్ఎస్ నాయకులు తాంద్ర నాగా బాబు టీ టైప్ మున్నీర్ అజ్మీరా విజయ్ కుమార్ తంబాల శ్రీనివాస్ జి. శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దంలక్ష్మీ**




**సిద్దిపేట జిల్లా,** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకువెళ్లాలని, డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలను అధికంగా చేయించినందుకు గాను సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షురాలు రూప ను శనివారం సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రశాంస పత్రంతో అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## అంగన్వాడీలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..





**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహణకు అందరూ భాగస్వామ్యం కావాలని అనంతగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అదనపు సిడిపిఓ అత్యుతాంబ పిలుపునిచ్చారు. శనివారం చిలకలగడ్డ అంగన్ వాడి కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రతీ నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.పరిసరాల్లో ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడమే దీని లక్ష్యం.ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి అయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులతో పాటు మనందరిదని అది మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్ది ఫైళ్లను, ఫర్నీచర్‌ను క్రమ పద్ధతిలో ఉంచుకోవడం,ప్రజల రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అడ్డంకులు లేకుండా చేయడం వంటివి అందులో భాగం నెలకో అంశాన్ని థీమ్‌గా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది.గత జనవరిలో 'న్యూ ఇయర్...క్లీన్ స్టార్ట్'అని అమలు చేశారు.ఇప్పుడు ఫిబ్రవరిలో 'మన మూలాలు..మన బలాలు' అనే అంశాన్ని తీసుకున్నారన్నారు.అలాగే ఈ నెలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర అనే అంశంతో కాలుష్యం లేని పర్యావరణం,ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ,స్వచ్ఛమైన నీటి వనరులు,ఇళ్ళు,గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలన్నారు.అనంతరం అంగన్వాడి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతిప్రియ, అంగన్వాడీ కార్యకర్త పార్వతి మరియు తదితరులు పాల్గొన్నారు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఏర్పాట్లు చేయాలి వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



**మంత్రాలయం:**మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్రనగర్ కాలనీలోని సెల్ టవర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీకారం చుట్టినట్లు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఎంపిపి గిరిజమ్మ సూచన మేరకు మండల గ్రాంట్ కింద రూ 17 లక్షల రూపాయలతో అడుగు ఎత్తు పైపులతో 500 మీటర్లు మేరా డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో రాంపురం రెడ్డి సోదలు భూమి పూజ చేసిన అనంతరం పనులు మొదలు పెడతామని చెప్పారు.

# వేసవిలో రక్షణ



ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు పెద్దపెద్ద వృక్షాలే వాడిపోతున్నాయి. ఇక పెరటి మొక్కల సంగతి వేరే చెప్పాలా? ఈ క్రమంలో పెరటి మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.వేసవికాలమని కుండీల్లోని మొక్కలకు అదేపనిగా నీరు పోస్తుంటారు కొందరు. ఇది మొక్కకు చాలా కీడు చేస్తుంది. మొక్కల వేర్లు మురిగిపోయే ప్రమాదం ఉంటుంది. అందులోనూ మిట్టమధ్యాహ్నం ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లు పెట్టవద్దు. సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాతే మొక్కలకు నీళ్లు పోయాలి. ఈ సమయమైతేనే.. నీళ్లు నేలలోకి ఇంకిపోవడానికి, వేర్లను చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.పెరటి తోటకు కలుపు మొక్కలు చేసే నష్టం అంతా ఇంతా కాదు. పోసే నీరు, వేసే ఎరువులో సింహభాగం.. అవే స్వీకరిస్తాయి. పెరటి మొక్కలను నిర్వీర్యం చేస్తాయి. కాబట్టి, మొక్కల సంరక్షణలో మొదట చేయాల్సిన పని 'కలుపు'ను ఏరివేయడం. ముఖ్యంగా కుండీలలో మీరు పెంచే మొక్క కాకుండా.. ఇంకా ఏ విధమైన మొక్కలు పెరిగినా వెంటనే తీసేయండి. అప్పుడు.. మీ మొక్కలకు బాగా పూలు పూస్తాయి, కాయలు కాస్తాయి.వసంత మాసంలో మొక్కల పెరుగుదల ఎక్కువ. ఈకాలంలో చీడపీడల బాధ తక్కువ. కాబట్టి, మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతుంటాయి. కాబట్టి, మొక్క మరింత ఆరోగ్యకరంగా ఉండాలంటే.. కత్తిరింపులు చేయాలి. క్రాసింగ్, దెబ్బతిన్న కొమ్మలు ఉంటే, వాటిని తొలగించాలి.మొక్కలు బాగా ఎదగాలని ఏ ఎరువులు పడితే అవి.. పరిమితికి మించి వాడటం మంచిదికాదు. మొక్కలకు సరిపోయేదే ఎన్నుకోవాలి. నత్రజని ఆధారిత ఎరువులు వేసవికి అనుకూలంగా ఉండటంతోపాటు మొక్కల పెరుగుదలనూ ప్రోత్సహిస్తాయి.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సు



**రాజవొమ్మంగి:**అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొ మ్మంగి మండలం స్థానిక సచివాలయంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజలు వ్యాపారస్తులు తో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అంబేద్కర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా కొంత సమయం కేటాయిస్తూ స్వచ్ఛత కార్యక్రమం కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా ప్రతి వ్యక్తి నడవాలని అన్నారు తదనంతరం ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాల ని దీనివలన భూమిలో నీటి జలాలు తగ్గిపోతున్నాయని ప్లాస్టిక్ వాడటం వలన పర్యావరణం కలుషితం అవుతుందని వారు అన్నారు అనంతరం విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి సర్పంచ్ రమణి ఎంపీటీసీ గొల్లపూడి పెద్దిరాజు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తహసిల్దార్ సత్యనారాయణ హెల్త్ వెలుగు డిపార్ట్మెంట్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# "పి వి టి జి గ్రామాలలో విద్యార్దులకు సమిధ స్వచ్ఛంద సంస్థ వితరణ"

**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలాల గిరిజన గ్రామాలైన రెల్లాలపాలెం,మర్రిపాలెం, మూలపేట,రొబ్బసింగి,గోపవరం, రామన్నపాలెం,సీతకండి, బొంకులపాలెం, కొండసంత,పి.జి.పాలెం, చిట్టింపాడు,మల్లవరం మొదలైన పి వి టి జి గిరిజన గ్రామాలలో అనకాపల్లి జిల్లా యలమంచిలి కు చెందిన సంఘమిత్ర డెవలప్మెంట్ అసోసియేషన్ – సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యలో దాతల సహకారంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, టేబుల్ బుక్స్,పెన్నులు,వేరుశనగ చక్కిలు,గుడ్ డే బిస్కెట్స్ మరియు సంతూర్ సబ్బులు సుమారు 320 మంది పైగా పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమిధ సంస్థ కార్యదర్శి డి వీరభద్రరావు మాట్లాడుతూ సంస్థ దాతల నుండి మరియు సంస్థ సభ్యుల నుండి విరాళములు సేకరించి,ముఖ్యంగా బాగా వెనుకబడి గిరిజన మారుమూల గ్రామాలలో చదువు కుంటున్న విద్యార్థులలో విద్యపై మక్కువ పెంచే దిశగా అదేవిధంగా స్కూల్ డ్రాపౌట్ కాకుండా ఉండే విధంగా విద్యార్థులకు పైన తెలిపిన మెటీరియల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని మరియు మారుమూల



గిరిజన ప్రాంతములలో గల గ్రామాలలో సీజనల్ వ్యాధులకు గురి కాకుండా పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ముఖ్యంగా విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత మరియు ప్రభుత్వ పాఠశాలలో లభించు పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటివద్ద లభించే పదార్థములతో సులభంగా పౌష్టికాహారం తయారుచేసుకొని,ఆహారంగాతీసుకోవాలని తెలియజేశారు. సంస్థకు చెందిన ఆరోగ్య కార్యకర్తలు పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా త్రాగునీరు మరగ



కాచి త్రాగాలని ముఖ్యంగా చేతి గోర్లు పెద్దవి కాకుండా అదేవిధంగా గోర్లలో మట్టి లేకుండా చేతులను శుభ్రంగా సబ్బు తో గాని బూడిద తో గాని శుభ్రపరచుకోవాలి సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సామాజిక కార్యకర్త సంజీవ్ వాడపల్లి మరియు సంస్థ ప్రోగ్రాం మేనేజర్ అయిన లగుడు వరహాల బాబు,సిబ్బందిసంధ్యారాణి,లక్ష్మి,అశ్వని,కర్రీ నాగేశ్వరరావు, ఆదివాసీ హక్కుల కార్యకర్త నల్లి కళ్యాణ్,సామాజిక కార్యకర్త నెల్లూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానంపై సీఈసీ కీలక నిర్ణయం

ఆధార్ కార్డుకు ఓటర్ ఐడీని అనుసంధానం చేసే దిశంగా సీఈసీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఓటరు ఐడీల్లో అవకతవకలు జరుగుతన్నాయని ఇటీవల అనేక ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. నకిలీ ఓటరు జాబితా ద్వారా బీజేపీ.. మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో గెలిచిందంటూ టీఎంసీ ఇటీవల ఆరోపించిన విషయం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓటరు కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేసే అంశంపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటూ యూఐడీఏఐ సీఈవోతో భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ (CEC Gyanesh Kumar) భేటీ కానున్నట్లు తెలుస్తోంది. ఎలక్టోరల్ డేటాలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు (link voter ID with Aadhaar) తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వివిధ శాఖల అధికారులతో సీఈసీ మంగళవారం సమావేశం అవనున్నారని ఆ శాఖ వర్గాలు తెలిపారు. సుమారు 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఓటర్ ఐడీ



కార్డు డూప్లికేట్ సమస్యకు మూడు నెలల్లో చెక్ పెట్టేలా చర్యలు

తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఏప్రిల్ 30లోగా అన్ని జాతీయ, రాష్ట్రాలకు చెందిన పార్టీల నుంచి కూడా సూచనలు కోరతారని చెబుతున్నారు. అదేవిధంగా దీనిపై బూత్ స్థాయి ఏజెంట్లు, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లతో పాటూ ఎన్నికల ఏజెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు సీఈసీ వర్గాలు తెలిపాయి.ఓటర్ల జాబితాను ఆధార్ డేటాబేస్‌తో అనుసంధానించేందుకు చట్టం అనుమతిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసే అంశంపై ఎలాంటి గడువూ నిర్దేశించలేదని ప్రభుత్వం పార్లమెంట్‌లో తెలిపింది. అదేవిధంగా ఓటరు జాబితాలతో తమ ఆధార్ వివరాలను అనుసంధానించని వారి పేర్లను ఓటర్ జాబితా నుంచి తొలగించరని కూడా ప్రభుత్వం పేర్కొంది.

# మహిళ ప్రాణాలు తీసిన MRI స్కాన్.. వీరు జాగ్రత్తగా ఉండాలి..

కొద్దిరోజుల క్రితం ఎమ్ఆర్ఐ స్కానింగ్ కారణంగా ఓ మహిళ చనిపోయింది.స్కానర్ లోపల ఉండగానే ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలోనే.. స్కానింగ్ ఎంత వరకు సేఫ్.. స్కానింగ్ చేయించుకునే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?.. ఎవరు ఎమ్ఆర్ఐ చేయించుకోవటం సురక్షితం కాదు.మహిళ ప్రాణాలు తీసిన MRI స్కాన్.. వీరు జాగ్రత్తగా ఉండాలి.. ఏదైనా సమస్య తీవ్రంగా.. ఎక్కువ కాలం నుంచి వేధిస్తుంటే.. ఎమ్ఆర్ఐ స్కాన్ తీయించుకోమని డాక్టర్లు సలహా ఇస్తుంటారు. శరీరంలో బయటకు కనిపించని సమస్యలు ఏవైనా ఉంటే అందులో బయటపడతాయి. డాక్టర్లు ఆ సమస్య తీవ్రతకు తగ్గట్టు చికిత్స అందిస్తారు. మనుషుల ప్రాణాలు కాపాడే ఎమ్ఆర్ఐ స్కాన్ల కారణంగా ప్రాణాలు కూడా పోతున్నాయి. కొన్ని సార్లు మిషన్ తప్పుల వల్ల.. మరికొన్ని సార్లు ఎమ్ఆర్ఐ స్కాన్ చేసే సిబ్బంది తప్పుల వల్ల అమాయక రోగులు ప్రాణాలు కోల్పోతున్నారు. గత ఫిబ్రవరి నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరుకు చెందిన ఓ మహిళ ఎమ్ఆర్ఐ స్కాన్ కారణంగా ప్రాణాలు కోల్పోయింది. స్కానింగ్ చేస్తుండగా..లోపలే ప్రాణాలు విడిచింది. ఏలూరు రూరల్ మండలం ప్రతికోళ్లంకకు చెందిన రామతులసమ్మ అనే మహిళకు గతంలో గుండెపోటు రావటంతో ఆపరేషన్ చేసిన



డాక్టర్లు పేస్ మేకర్ అమర్చారు. అప్పటి నుంచి డయాలసిస్ చేయించుకుంటోంది. ఈ నేపథ్యంలోనే డాక్టర్ సూచన మేరకు స్కానింగ్ కోసం వెళ్లింది. అక్కడి సిబ్బంది మెటల్ డిటెక్టర్ సాయంతో ఆమెను పరీక్షించకుండా స్కానింగ్ మిషన్‌లోకి పంపారు. రామతులసమ్మ లోపలే చనిపోయింది.

**ఎమ్ఆర్ఐ స్కానింగ్ వల్ల ఎవరికి ప్రమాదం?..**

సాధారణంగా ఎమ్ఆర్ఐ స్కానింగ్ అనేది చాలా సేఫ్. సాధారణ జనాలకు దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, ఏదైనా సమస్య కారణంగా శరీరంలో మెటల్‌ను అర్చినట్లు అయితే అలాంటి వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే.. ఎమ్ఐఆర్ఐ స్కాన్ బలమైన అయస్కాంత శక్తితో పని చేస్తుంది. దాని వల్ల శరీరానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. కానీ, శరీరంలో అమర్చిన పరికరాలు పని చేయటం మానేసే అవకాశం ఉంది. అయస్కాంత, రేడియో తరంగాల సిగ్నల్స్ కారణంగా వేడి ఉత్పత్తి అవుతుంది. లోపల ఉన్న పరికరాలను కదల్చే అవకాశం కూడా ఉంది. ఇలా జరిగినపుడు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు.. కొన్ని సార్లు అలర్జీకి గురయ్యే అవకాశం కూడా ఉంది. ఒకవేళ అలర్జీ వచ్చినట్లయితే డాక్టర్ సలహా మేరకు మెడిసిన్స్ తీసుకుంటే సరిపోతుంది.

**వీరికి ఎమ్ఆర్ఐ స్కాన్ సురక్షితం కాదు..**

గుండెకు సంబంధించి.. కార్డియాక్ డివైజెస్ అయిన పేస్ మేకర్, ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డెఫిబ్రిలేటర్, కొన్ని రకాల న్యూరో స్టిములేటర్స్ సురక్షితం కాదు. ఇక, మెదడుకు సంబంధించి ..బ్రెయిన్ అనేయురిజమ్ క్లిప్స్, మెటల్ కాయిల్స్ లేదా రక్త నాళాల్లో అమర్చిన స్టంట్స్, మెటల్ క్లిప్స్, సర్జికల్ ప్రొసిజర్ కోసం వాడిన సుతరస్లు ఎమ్ఆర్ఐకి సురక్షితం కాదు. కొన్ని రకాల చెవి, పళ్ల ఇంప్లాంట్లు చేయించుకున్న వారికి ఎమ్ఆర్ఐ కారణంగా సమస్యలు వస్తాయి. మరీ ముఖ్యంగా ఐరన్, కోబాల్ట్, నికేల్ తో తయారు చేసిన వస్తువులు ఎమ్ఐఆర్ఐకి సురక్షితం కాదు

# చైనాలో షాకింగ్ ఉదంతం.. నాలుగు వేల మంది కస్టమర్లకు రెస్టారెంట్ పరిహారం

ఇద్దరు వ్యక్తులు చేసని పనికి అభాసుపాలపై ఓ చైనా రెస్టారెంట్ ఏకంగా 4 వేల మంది కస్టమర్లకు పరిహారం చెల్లించింది. ఈ ఉదంతం ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.చైనాలో తాజాగా షాకింగ్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఓ భారీ పొరపాటు కారణంగా ఇబ్బంది పడ్డ సుమారు 4 వేల మంది కస్టమర్లకు చైనా రెస్టారెంట్ చెయిన్ హాయ్‌డిలావో యాజమాన్యం పరిహారం చెల్లించుకుంది. ప్రస్తుతం ఈ ఉదంతం స్థానికంగానే కాకుండా నెట్టింట కూడా సంచలనానికి దారి తీసింది.పూర్తి వివరాల్లోకి వెళితే, షాంఘాయ్‌లోని రెస్టారెంట్ చెయిన్‌కు చెందిన ఓ బ్రాంచ్‌లో ఇద్దరు వ్యక్తులు ప్రైవేటు గదిలో విందు ఆరగించారు. ఆ సందర్భంగా వారు వంటగదిలో మరుగుతున్న సూప్‌లో మూత్ర విసర్జన్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో పెను కలకలానికి దారి తీసింది.దీంతో, సదరు సంస్థ ఇబ్బందుల్లో పడింది. అసలు ఘటన ఎక్కడ జరిగిందో తెలుకునేందుకు కూడా చాలా సమయం పట్టింది. సిబ్బందికి శిక్షణ లేమి, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా లేకపోవడంతో ఈ ఘటన జరిగినట్టు



అంగీకరించింది. దీనికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్టు పేర్కొంది. అసలేం జరిగిందీ తెలుసుకున్నాక విచారం వ్యక్తం చేసిన సంస్థ యాజమాన్యం పరిహారం ప్రకటించింది. ఈ ఘటనతో ప్రభావితమైన సుమారు 4 వేల మందికి పరిహారం చెల్లిస్తున్నట్టు పేర్కొంది. మరోసారి ఇలా జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. అస్సలు మర్యాద లేదు.. సాటి భారతీయుడిని తిట్టిపోసిన ఎన్నారై!అయితే, కస్టమర్లకు ఎంత మొత్తం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ఘటనపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టు వెల్లడించింది. కోర్టులో న్యాయపోరాటం ప్రారంభిస్తున్నట్టు పేర్కొంది. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అమెరికాలోని న్యూహాంప్‌షైర్‌లో ఇటీవల దాదాపు ఇలాంటి ఘటన వెలుగు చూసింది. పచారీ సామాన్ల షాపులో ఓ కంటెంట్ క్రియేటర్ మూత్ర విసర్జన్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. రంగంలోకి దిగిన పోలీసులు సదరు కంటెంట్ క్రియేటర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్నేహపూర్వకమైన విధానాల ద్వారానే వివాదాలు పరిష్కరించుకోవాలి










## హైకోర్టు న్యాయమూర్తి చీమలపాటి రవి

**మంగళగిరి:** కోర్టు గుమ్మం తొక్కకుండానే ప్రత్యామ్నా య విధానాల ద్వారా వివాదాల పరిష్కారం చౌకగా మరియు సత్వర న్యాయం పొందవచ్చని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు గౌరవ న్యాయమూర్తి చీమలపాటి రవి అన్నారు. శనివారం ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాస్ సెమినార్ హాలులో 'ఏషియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్' సంస్థతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ సంయుక్తంగా నిర్వహించిన ఒక్కరోజు కార్యశిబిరానికి చీమల పాటి రవి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులందరూ వీలైనంతవరకు స్నేహపూర్వకమైన విధానాల ద్వారా ముఖ్యంగా చట్టప్రకారమైన ఆర్బిట్రేషన్ అనగా మధ్యవర్తిత్వపు పద్ధతిలో కోర్టు వెలుపల వివాదాలను పరిష్కరించుకుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయని సూచించారు. వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.గంగాధర్ రావు ప్రస్తావించినట్లు ఆర్బిట్రేషన్ చట్టం ముందు నుంచి మన దేశంలో రచ్చబండ విధానం ద్వారా పెద్దలు తీర్పు చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేస్తూ గంగాధర్ రావు మాటలని ఏకీభవించారు. రవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ న్యాయ విద్యార్థులు అన్ని రంగాల వలే వారి రంగంలో కూడా నూరు శాతం విజయం సాధించే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే క్రమశిక్షణ, సహనం వంటి లక్షణాలతో శ్రమించాలని పిలుపునిచ్చారు. గతంలో ప్రజల్లో నిజాయితీ, సోదర భావాలు ఉండటం కారణంగా గ్రామ పెద్దల తీర్పులతో వివాదాలు సత్వరమే పరిష్కారం అయ్యేవన్న సంగతిని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మారిన కాలమానం ప్రకారం మనలో కోరికలు అధికమై అహంతో ప్రతిదీ లిటిగేషన్‌కే ప్రాధాన్యమిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా పరిష్కారం కానీ కేసుల సంఖ్య ఐదు కోట్లను దాటిపోవడం మనందరినీ భయభ్రాంతులకు గురి చేసే విషయంగా చెప్పుకొచ్చారు. విశ్వవిద్యాలయ ఉపకుల పతి ప్రొఫెసర్ కె.గంగాధర్ రావు మాట్లాడుతూ తనకి ఎంతో మంది న్యాయవాదులతో పరిచయాలు ఉన్నప్పటికీ ఏనాడు కోర్టు గుమ్మం తొక్కే పరిస్థితిరాకపోవడం అదృష్టమని చెప్పారు. అయితే తమ తాతల కాలంలో రచ్చబండ విధానంలో ముత్తాత మరియు తాత ఆ గ్రామస్తుల వివాదాలని పరిష్కరిస్తుంటే తద్వారా తన కుటుంబానికి దక్కిన కీర్తిని అనుభవిస్తూ తాము చాలా గర్వించే వారమని ఆయన తన గతాన్ని సభకు వివరించారు. విశ్వవిద్యాలయ రెక్టర్ ప్రొఫెసర్ కె.రత్నషీలామణి మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ వంటి విధానం ఎక్కువమందికి అవగాహన లేకపోవడం వలన కేసుల సంఖ్య అధికమైపోతుందని విచారం వ్యక్తం చేశారు. అసలు వివాదాలు పెరిగిపోవటానికి చాలామంది న్యాయం కోసం కాకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం కోర్టు గుమ్మాన్ని ఆశ్రయిస్తున్నారని చెప్పారు. రిజిస్ట్రార్ జి.సింహాచలం మాట్లాడుతూ ముఖ్యఅతిథి మరియు గౌరవ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవి లాంటి వారు ఇప్పటికీ తమ తండ్రి మాటని జవదాటకుండా సాధిస్తున్న విజయాలు చూస్తుంటే ఆనాటి రామాయణ పద్ధతులు ఈనాడు కూడా సత్ఫలితాలనిస్తూ ఇలాంటి వారిని గొప్ప శిఖరాలకు చేర్చేలా చేస్తున్నాయని కొనియాడారు. గౌరవ అతిథి సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది ఆర్.శాంతన కృష్ణన్ మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయవిద్యలో ఆర్బిట్రేషన్‌ను ఒక సబ్జెక్టుగా తీసుకువచ్చి ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. అయితే కేంద్రం మీడియేషన్ చట్టాన్ని 2023లో తీసుకువచ్చినప్పటికీ అమలుకు శ్రీకారం చుట్టకపోవడం ఎంతో విచారకరమని అభిప్రాయపడ్డారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తమ న్యాయవిభాగం ద్వారా న్యాయవాదులకు, విద్యార్థులకు ఇలాంటి వర్క్ షాప్‌లు నిర్వహిస్తూ వివాదరహిత సమాజ నిర్మాణానికి పూనుకోవటం ఎంతో అభినందనీయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కార్య శిబిరం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్.ఎల్ జయశ్రీ తన అధ్యక్ష ఉపన్యాసంలో ఆర్బిట్రేషన్ చట్టం గురించి కూలంకుషంగా వివరించి అందులో న్యాయవాదుల పాత్రని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చివరిగా ఏసీఐఏఎం కో ఫౌండర్ డాక్టర్ సూర్య రాజు, వర్సిటీ రిజిస్ట్రార్‌లు న్యాయ విద్యార్థుల ఇంటర్న్ షిప్‌కు సంబంధించిన అవగాహన ఒప్పంద పత్రాలను మార్పిడి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, వర్సిటీ లీగల్ అడ్వైజర్ నర్రా శ్రీనివాసు, డాక్టర్ పివెంకటరమణ, డాక్టర్ నూతక్కి సతీష్, డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ ఘంటా సతీష్ కుమార్, డాక్టర్ జ్యోతి సంపూర్ణ, బి.వి.చెన్నారావు, పరుచూరు కుమారి, ఆంగ్ల అధ్యాపకులు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ అభిలాష్ గోపీనాథన్, ఇందిరా ప్రియదర్శిని లా కాలేజ్ ప్రిన్సిపాల్ నటరాజ్, మరియు వర్సిటీ, అనుబంధ కళాశాలల న్యాయ విద్యార్థిని విద్యార్థులు, వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదాం

## వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



**మంత్రాలయం :** మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదామని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ప్రజలను కోరారు. శని వారం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి. రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ మంత్రాలయం నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఎంటిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ వరుస లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఉందని గ్రామంలోని ప్రతి ఒక్కరూ పొడి చెత్తను తడి చెత్తను వేరు వేరుగా చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి వేసి సహకరించాలని కోరారు. చెత్తను తమ డస్ట్ బిన్ లో వేసి తీసి పెట్టుకోవాలని పరిశుభ్రతకు ఎప్పటికప్పుడు సహకరించి స్వచ్ఛత కలిగిన మంత్రాలయం పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు సచివాలయ ఉద్యోగులు వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత ఇంజనీ రింగ్ అసిస్టెంట్ శివ ఎన్ ఆర్ ఇజియస్ టిఎ కృష్ణ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మాదిగ సంజన్న ను చంపిన నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలి

## బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలకలడోన దేవపుత్ర



**మంత్రాలయం :** మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామంలో తన స్వగృహం నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా బిఎస్ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర మాట్లాడుతూ కర్నూల్ నగరం షరీఫ్ నగర్ కు చెందిన టిడిపి నేత మాదిగ సంజన్న అత్యంత కిరాతకంగా, పాషవికంగా, ఆటవికంగా చంపిన ముద్దాయిలను, నిందితులను తక్షణమే రిమాండ్ చేసి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ ,శిక్ష విషయంలో నిర్లక్ష్యం వహిస్తే జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా మాదిగ సంజన్న కుమారుడు చెప్పిన వాంగ్మూలం ప్రకారం పెత్తందారుల కులాలైన సుదర్శన్ రెడ్డి ,శివారెడ్డి నీ అదుపులోకి తీసుకొని రౌడీషీటర్ అంజి కు ఉరిశిక్ష విధించి భాదిత కుటుంబానికి న్యాయం చేసి, కర్నూల్ నగరంలో ఇలాంటి హత్యలు, మారానహొమాలు జరగకుండా కర్నూల్ జిల్లా ఎస్పీ పటిష్ట బంధ చేయాలని మాట్లాడారు.

# ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**చింతలపూడి:-** ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫైర్ స్టేషన్ పారిశుధ్య కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో విలీనం కావడానికి 1000 సంవత్సరాలు కాలం పడుతుందని దానివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ప్రజలు ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రమాదాన్ని గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పేపర్ వస్తువులు వినియోగించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పెంపొందుతుందని రోషన్ కుమార్




హితవు పలికారుప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు బాధ్యతతో కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మున్సిపల్ కమిషనర్ పావని మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించి వాతావరణం కలుషితం కాకుండా భూమిని ప్రకృతిని కాపాడాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో పురపాలక ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఆర్ సి యం చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**కామవరపుకోట:-** స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకుంటే గమనం లేదు స్త్రీ లేకుంటే అసలు సృష్టే లేదు అని చింతలపూడి శాసన సభ్యులు రోషన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిగా, చెల్లిగా, భార్యగా కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం కుటుంబానికి త్యాగం చేస్తారని, అంతటి గొప్ప మహిళలకు మనసారా ధన్యవాదాలు చెప్పుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళల కోసం ప్రత్యేకంగా కామవరపుకోట ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ బివి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన మహిళలను సత్కరించారు. నారీ శక్తికి వందనం అంటూ ఎమ్మెల్యే కీర్తించారు. ఏలూరు పీఠాధిపతి మోస్ట్ రెవ.బిషప్ జయరావు పొలిమేర మాట్లాడుతూ రోమ్ నగరం లో ఉన్న పోప్ నుంచి మహిళకు ఇవ్వాల్సిన గౌరవం, యువత మహిళల పట్ల ఎలా నడుచుకోవాలి అనే విషయాలను చక్కగా వివరించారు. కార్యక్రమంలో గురువులు కన్యస్త్రీలు, ఏలూరు పీఠం నుంచి అధిక సంఖ్యలో మహిళలు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# నందికొట్కూరులో మహిళ దారుణ హత్య..



## అనుమానంతో భార్యను చంపిన భర్త.





**నందికొట్కూరు:** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మహిళను దారుణంగా చంపిన శనివారం వెలుగులోకి వచ్చింది. బావ ఇలా ఉన్నాయి నందికొట్కూరు పట్టణంలోని ఆత్మకూరు రోడ్డులో గల బైరెడ్డి శేష శేనా రెడ్డి నగర్ లో నివసిస్తున్న అబ్దుల్లా తన భార్య షేక్ నజీమూన్(21) పై అనుమానంతో శుక్రవారం ఆమెను అతి దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. బండి ఆత్మకూర్ కు చెందిన నజీమూన్ కు నందికొట్కూరు కు చెందిన అబ్దుల్లాకు గత మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది వీరికి ఒక కూతురు ఉంది. గత కొంతకాలంగా భార్య సెల్ ఫోన్ తో మాట్లాడుతూ ఉండేదని అబ్దుల్లాకు తల్లి చెప్పడంతో భార్యపై అనుమానం పెంచుకున్న అబ్దుల్లా శుక్రవారం దారుణ హత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఉన్న ఈ లెక్కతీతో ఆమెపై దాడి చేసి కట్టెతో కొట్టడంతో తీవ్ర గాయాల పాలైన నజీమూ న్ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్యులు ఆమెను పరిశీలించి ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం చికిత్సల కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోని చనిపోయిందని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహిళా దారుణ హత్యపై ఆత్మకూరు డిఎస్పి ఆర్ రామాంజనేయ శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. డీఎస్పీ వెంట నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం నందికొట్కూర్ పట్టణ ఎస్సై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**రాజవొమ్మంగి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్న గూడెం గ్రామం బాలుర గురుకుల ఆశ్రమ పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థుల కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాందోళన చెందవద్దని మానసిక ప్రశాంతతతో ఉండి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని తాము చదివిన పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయటానికి ప్లాంకులు అందజేశారు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు సతీష్ మరియు బోడారపు కృష్ణ మాస్టారులు విద్యార్థులకు పరీక్షలకు పెన్నులు స్కేల్స్ మరియు ఫైల్స్ అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ ఆఫీసును వార్షిక తనిఖీ లు నిర్వహించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్

**జంగారెడ్డిగూడెం:** పోలీస్ స్టేషన్లకు వచ్చే నిరుపేదలు, వృద్ధులు, మహిళల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రత పాటించాలి. పోలీస్ అధికారులు బేసిక్ & విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియంత్రణ చేపట్టాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలి. గంజాయి రవాణా, నాటు సారా తయారీపై కఠిన చర్యలు చేపట్టాలి. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. తరుచుగా రిపోర్ట్ అవుతున్న నేరాలను విశ్లేషించాలి. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి జిల్లా ఎస్పీ తగిన సూచనలు, సలహాలు , ఆదేశాలు ఇచ్చినారుఅన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీని మరింత ముమ్మరం చేసి, అనుమానాస్పద వ్యక్తుల యొక్క కదలికలపై నిఘా నిర్వహించి ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయాలి. రౌడీ షీటర్లు, చెడు నడత గల వ్యక్తుల వివరాలు సేకరించి, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. ప్రజలకు సైబర్ నేరాల ప్రమాదాలు వివరించి, అవగాహన కల్పించాలి. సైబర్ నేరాలపై సోషల్ మీడియా ద్వారా జరిగే అనర్థాలను గురించి ప్రజలకు మహిళలకు మరియు బాలికలకు స్కూలు కాలేజీల వద్ద పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కి తెలియజేసిన వారికి సహాయం అందిస్తారనే విషయాలపై అవగాహనను కల్పించాలని పబ్లిక్ గ్రీవెన్స్ నందు ప్రజల ఇచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించి, సంబంధిత పోర్టల్‌లో నివేదికలు అప్‌లోడ్ చేయాలి. జి.ఎం.ఎస్.కే.ల ద్వారా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలు,



బాలికల సంరక్షణ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ ను మహిళలు బాలికల యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలి. స్కూళ్లు, కాలేజీ ల్లో శక్తి యాప్ ను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని,ఆపద సమయాలలో మరియు అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ను గాని లేదా డయల్ 112 గాని సమాచారాన్ని అందించిన ఎడల నిమిషాల వ్యవధిలో బాధితులకు సహాయం అందించబడుతుందని సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు దశ దిశను నిర్దేశించిన జిల్లా ఎస్పీ జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు మరియు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మనసు మార్చుకున్న రోహిత్.. ఒక్కసారిగా ప్లాన్ చేంజ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ యూ-టర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సారథ్యం విషయంలో అతడు వెనక్కి తగ్గాడని వినిపిస్తోంది. ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పిన హిట్‌మ్యాన్.. వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతున్నాడు. ఇటీవలే 50 ఓవర్ల ఫార్మాట్‌లో చాంపియన్స్ ట్రోఫీని టీమిండియాకు అందించిన రోహిత్.. ఈ ఫార్మాట్‌లో మరో రెండేళ్ల పాటు ఆడాలని అనుకుంటున్నాడట. వన్డే వరల్డ్ కప్-2027లో ఆడాలని భావిస్తున్నాడట. అయితే టెస్ట్ సారథ్యంలో విషయంలో ముందు తీసుకున్న నిర్ణయాన్ని అతడు వెనక్కి తీసుకున్నాడని వినిపిస్తోంది. దీని గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మనసు మారిందిలాంగ్ ఫార్మాట్‌లో వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడిన రోహిత్.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆఖరి టెస్ట్ నుంచి తప్పుకున్నాడు. దీంతో భవిష్యత్తులో టెస్టుల్లో ఆడినా.. సారథ్య బాధ్యతల నుంచి తప్పుకుంటాడనే పుకార్లు వినిపించాయి. బీసీసీఐ పెద్దలు కూడా జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్ చేసి.. హిట్‌మ్యాన్‌ను బ్యాటర్‌గా కంటిన్యూ చేయాలని భావిస్తున్నట్లు గాసిప్స్ వచ్చాయి. అయితే ఒక్క సక్సెస్‌తో అంతా మారిపోయిందని తెలుస్తోంది.



చాంపియన్స్ ట్రోఫీ-2025లో విజేతగా నిలవడంతో రోహిత్ మనసు మార్చుకున్నాడని సమాచారం.సక్సెస్ ఇచ్చిన కిక్‌తో..టెస్టుల్లోనూ టీమిండియాను లీడ్ చేయాలని అనుకుంటున్నాడట రోహిత్. కెప్టెన్ పోస్ట్‌లో మరికొన్నాళ్లు కంటిన్యూ అవ్వాలని భావిస్తున్నాడట. చాంపియన్స్ ట్రోఫీలో అతడు జట్టును నడిపిన తీరు, బ్యాటింగ్‌లో చెలరేగిన విధానం చూసి సెలెక్షన్ కమిటీ, బీసీసీఐ పెద్దలు కూడా టెస్ట్ కెప్టెన్‌గా అతడ్ని కంటిన్యూ చేయాలని డిసైడ్ అయ్యారట. చాంపియన్స్ ట్రోఫీ గెలుపు లేకపోతే రోహిత్ యూ-టర్న్ తీసుకునేవాడు కాదని తెలుస్తోంది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై విక్టరీ ఇచ్చిన కిక్.. లాంగ్ ఫార్మాట్‌లోనూ అగ్రెసివ్‌గా ముందుకెళ్లాలనే ఆలోచన అతడిలో కలిగేలా చేసిందని సమాచారం. ఒక్క విజయం రోహిత్‌లో ఎనలేని స్ఫూర్తి, నమ్మకాన్ని నింపిందని వినిపిస్తోంది. ఇకపోతే, ఐపీఎల్-2025లోనూ దుమ్మురేపాలని చూస్తున్నాడు హిట్‌మ్యాన్. చాంపియన్స్ ట్రోఫీ ఫామ్‌నే క్యాష్ రిచ్ లీగ్‌లోనూ కంటిన్యూ చేయాలని అనుకుంటున్నాడు. అతడు క్లిక్ అయితే ముంబై ఇండియన్స్‌కు ఢోకా ఉండదనే చెప్పాలి.

# కొత్త బిజినెస్ స్టార్ట్ చేసిన అయ్యర్.. వాళ్లే టార్గెట్‌గా..

టీమిండియా స్టార్లకు మంచి ఫ్యాషన్ సెన్స్ ఉంది. ఇది వాళ్లు ధరించే బట్టలు, వాచ్‌లు, క్యాప్స్ లాంటి వాటిని చూసి చెప్పొచ్చు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ లాంటి వాళ్లు ఎప్పటికప్పుడు ట్రెండ్ సెట్ చేస్తుంటారు. డిఫరెంట్ క్లోత్స్‌తో ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తుంటారు. ఇక్కడితో వాళ్లు ఆగిపోలేదు.. దీన్నే బిజినెస్ ఐడియాగానూ మార్చుకున్నారు. ఇప్పటికే కోహ్లీ క్లోత్ బిజినెస్‌లోకి అడుగుపెట్టాడు. తాజాగా అయ్యర్ కూడా కొత్త వ్యాపారం మొదలుపెట్టాడు. అతడు స్టార్ట్ చేసిన బిజినెస్ ఏంటనేది ఇప్పుడు చూద్దాం..అదే లక్ష్యంగా..క్లోతింగ్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు అయ్యర్. హ్యూమన్ అనే కంపెనీతో కొలాబొరేట్ అయ్యాడీ స్టార్ బ్యాటర్. కొత్త ఫ్యాషన్ కలెక్షన్‌ను యూత్‌కు పరిచయం చేయడమే టార్గెట్‌గా తాము ఒక్కటయ్యామని హ్యూమన్-అయ్యర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్యాషన్,
పర్సనల్ ఎక్స్‌ప్రెషన్ ఉట్టిపడేలా తమ ఉత్పత్తులు ఉంటాయని హ్యూమన్ సంస్థకు చెందిన ప్రణవ్ మిశ్రా తెలిపారు.ఎంతో ఇష్టంహ్యూమన్-అయ్యర్ భాగస్వామ్యంలో రూపొందుతున్న దుస్తుల్లో టీషర్ట్స్‌తో పాటు షర్ట్స్, బాటమ్స్ ఉంటాయని ప్రణవ్ పేర్కొన్నారు. యూత్‌కు నచ్చేలా స్ట్రీట్ ఫ్యాషన్ ఉట్టిపడేలా వీటిని డిజైన్ చేశామన్నారు. 'ఇదో అద్భుతమైన అనుభవం. ఫ్యాషన్ అంటే ముందు నుంచి నాకు ఇష్టం. హ్యూమన్ టీమ్‌తో కలసి పని చేయడం వల్ల ఫ్యాషన్‌ను మరింతగా అర్థం చేసుకున్నా. ప్రతి చిన్న విషయాన్ని వాళ్లు లోతుగా అధ్యయనం చేస్తారు. కళను ఫ్యాషన్‌తో వాళ్లు జోడించిన తీరు చాలా ప్రత్యేకంగా అనిపించింది' అని అయ్యర్ చెప్పుకొచ్చాడు. కాగా, గతేడాది ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఆడిన శ్రేయస్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఈ



సీజన్ మార్చి 20న మొదలుకానుంది. కానీ అయ్యర్ టీమ్ మాత్రం 25వ తేదీన గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌తో తమ ప్రయాణాన్ని షురూ చేయనుంది.

# సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ న్యూస్.. తెలుగోడు వచ్చేస్తున్నాడు

ఐపీఎల్ కొత్త సీజన్‌కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అదిరిపోయే న్యూస్. సింగిల్ హ్యాండ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసే తెలుగోడి రాక ఖాయమైంది. టోర్నమెంట్‌లో ఆడతాడో లేదో అనుకుంటే తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నాడా ధమాకా ప్లేయర్. ఇక ఎస్ఆర్‌హెచ్‌ను ఆపడం అంత ఈజీ కాదు. టోర్నీ ఆరంభానికి ముందే ఆరెంజ్ ఆర్మీ క్యాంప్‌లో అంత జోష్, పాజిటివ్ ఎనర్జీ నింపుతున్న ఆ ప్లేయర్ మరెవరో కాదు.. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి. ఈ ఐపీఎల్‌లో అతడు ఆడటం ఖాయంగా కనిపిస్తోంది. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..బోర్డు నుంచి క్లియరెన్స్‌పక్కటెముకల నొప్పి వల్ల ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు నితీశ్ రెడ్డి. ఫస్ట్ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ చేయని తెలుగోడు.. సెకండ్ టీ20 కోసం ప్రాక్టీస్ చేస్తుండగా గాయం బారిన పడ్డాడు. మిగిలిన



మ్యాచులతో పాటు మొత్తం వన్డే సిరీస్‌కు కూడా అతడు దూరమయ్యాడు. ఒకవేళ ఇంజ్యూరీ కాకపోయి ఉంటే చాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా దుబాయ్ ఫ్లైట్ ఎక్కేవాడు నితీశ్. కానీ ఆ చాన్స్ లేకుండా పోయింది.

ఐపీఎల్-2025లో అతడు ఆడతాడా.. లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో ఎస్ఆర్‌హెచ్‌కు గుడ్ న్యూస్. బీసీసీఐ నుంచి నితీశ్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిందని వినిపిస్తోంది.అన్ని టెస్టులు పాస్‌బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్టులను నితీశ్ రెడ్డి సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశాడని సమాచారం. బోర్డు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యో-యో టెస్టులో కూడా తెలుగోడు పాస్ అయినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ క్లియరెన్స్ రావడంతో ఐపీఎల్-2025లో ఆడేందుకు నితీశ్ సిద్ధమవుతున్నాడని వినిపిస్తోంది. త్వరలోనే ఎస్ఆర్‌హెచ్ టీమ్‌తో అతడు జాయిన్ కానున్నాడట. అతడి రాకపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక అరాచకమేనని ప్రత్యర్థి జట్లకు వార్నింగ్ ఇస్తున్నారు. కాగా, గతేడాది ఆఖర్లో జరిగిన మెగా ఆక్షన్‌కు ముందు నితీశ్‌ను రూ.6 కోట్లకు అట్టిపెట్టుకుంది ఆరెంజ్ ఆర్మీ.

# పసిడి రికార్డు పరుగు


**న్యూఢిల్లీ:** బంగారం ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ తొలిసారిగా 3,000 డాలర్ల మైలురాయిని దాటింది. శుక్రవారం ఒక దశలో 0.6 శాతం పెరుగుదలతో 3,009.10 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. సిల్వర్ కూడా ఒక శాతానికి పైగా పెరిగి 34.65 డాలర్లకు ఎగబాకింది. ట్రంప్ సుంకాల వడ్డనతో అంతర్జాతీయంగా పెరిగిన వాణిజ్య ఉద్రిక్తతలతో పాటు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే సమీక్షలో ప్రామాణిక వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు తాజా గోల్డెన్ ర్యాలీకి ఆజ్యం పోశాయి. ఎందుకంటే, ఆర్థిక అనిశ్చితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా బంగారానికి పేరుంది. ఇందుకుతోడు, అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లు భారీగా దిద్దుబాటుకు లోనవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఈ విలువైన లోహాల్లోకి మళ్లిస్తుండటంతో బంగారం, వెండికి డిమాండ్ అనూహ్యంగా పెరిగి గత రెండు వారాలుగా ధరలు వేగంగా ఎగబాకుతున్నాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు సైతం పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటూ వస్తుండటం ప్రస్తుత గోల్డ్ ర్యాలీకి మరో కారణమని వారన్నారు.ఏడాది చివరి నాటికి 3,300 డాలర్లకు!?అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఈ ఏడాదిలో ఇప్పటివరకు 14 శాతానికి పైగా పెరిగింది. ట్రంప్ సుంకాలతో మున్ముందు ఆర్థిక అనిశ్చితులు మరింత తీవ్రతరమయ్యే




అవకాశాలున్నాయి. ఇందుకుతోడు, అమెరికా మళ్లీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చన్న అంచనాలూ ఉన్నాయి. ఇదే గనక జరిగితే, బంగారం, వెండి ధరలు మరింత ఎగబాకడం ఖాయమని బులియన్ విశ్లేషకులు అంటున్నారు. వచ్చే వారమూ గోల్డ్ ర్యాలీ కొనసాగవచ్చని శాక్సో బ్యాంక్ కమోడిటీ విభాగ అధిపతి అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు. కాగా, అంతర్జాతీయ బ్యాంకింగ్, ఆర్థిక సేవల సంస్థ ఏఎన్‌జెడ్ ఈ ఏడాది గోల్డ్ టార్గెట్‌ను 3,050 డాలర్లుగా అంచనా వేసింది.

మన దగ్గర రూ.లక్ష దాటుద్దా..?అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్‌కు అనుగుణంగా దేశీయంగానూ పసిడి ధరలు సరికొత్త జీవితకాల గరిష్ఠానికి చేరాయి. హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.1,200 పెరుగుదలతో దాదాపు రూ.90,000 (రూ.89,780)కు చేరింది. 22 క్యారెట్ల లోహం రూ.82,300 పలికింది. కిలో వెండి రూ.1.12 లక్షలకు ఎగబాకింది. బులియన్ విశ్లేషకుల అంచనాల ప్రకారం.. ఈ ఏడాది చివరినాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరితే, దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం రూ.లక్ష దాటే అవకాశాలున్నాయి.నగలపై భారీ డిస్కౌంట్లుపసిడి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి పెరగడంతో స్వర్ణాభరణాలకు గిరాకీ భారీగా తగ్గిందని, కస్టమర్లు వెల్లడించారు.

# బుర్ర వాడకపోతే కెరీర్ షెడ్డుకే.. బుమ్రాపై ఆసీస్ లెజెండ్ సీరియస్



క్రికెట్‌లో గాయాలు సహజమే. జెంటిల్మన్ గేమ్‌లో ఇంజ్యూరీలు కామన్. ముఖ్యంగా పేస్ బౌలర్లు ఎక్కువగా గాయాల బారిన పడుతుంటారు. ఇలా ఇంజ్యూరీ బారిన పడిన కొందరు ఆటగాళ్లు తిరిగి మునుపటి స్థాయిలో రాణించలేక కనిపించకుండా పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో భారత పేసర్లు ఇలాగే గాయాల పాలవుతున్నారు. వెటరన్ పేసర్ ఇంజ్యూరీ తర్వాత రీఎంట్రీ ఇచ్చి రాణించాడు. పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఇప్పుడు రికవరీ స్టేజ్‌లో ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతడ్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు కంగారూ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్. ఇంతకీ అతడు ఏమన్నాడంటే..ఫోకస్ చేయాలెవెన్ను నొప్పి కారణంగా చాంపియన్స్ ట్రోఫీకి పూర్తిగా దూరమయ్యాడు బుమ్రా. ఇంకా ఫుల్‌గా రికవర్ కాకపోవడంతో ఐపీఎల్-2025లో ఆరంభ మ్యాచులకు అతడు దూరమయ్యే చాన్స్ ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆసీస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బుర్ర వాడకపోతే బుమ్రా కెరీర్ షెడ్డుకే అని హెచ్చరించాడు. అతడు స్మార్ట్‌గా ఉండాలని.. తన శరీరాన్ని కాపాడుకోవడంపై ఫోకస్ చేయాలని సూచించాడు. భారత జట్టుకు బుమ్రా అవసరం ఎంతగానో ఉందని స్పష్టం చేశాడు.వర్కౌట్ కాదు'బుమ్రా తన శరీరం మీద ఎక్కువ ఒత్తిడి పెడతాడు. గాయాల బారిన పడకుండా కొన్నిసార్లు బాగానే మేనేజ్ చేశాడు. కానీ బ్యాడ్ లక్. ప్రతిసారీ అలా చేయడం వర్కౌట్ కాదు. ఇంజ్యూరీ నుంచి రికవర్ అయి తిరిగి రావడానికి ఎంత సమయం పడుతుందో అతడికి బాగా తెలుసు. జిమ్‌లో ఎంత సేపు శ్రమించాలనేదీ బుమ్రాకు ఐడియా ఉంది. అతడు ఇప్పుడు కుర్రాడేమీ కాదు. ఇక మీదట అతడు మరింత తెలివిగా, జాగ్రత్తగా వ్యవహరించాలి. గ్రౌండ్‌లోనే కాదు.. బయట కూడా మరింత కష్టపడాలి' అని మెక్‌గ్రాత్ సూచించాడు.

# కూర్చున్న కొమ్మను నరుక్కుంటున్న రాహుల్.. తెలిసే చేస్తున్నాడా..



టీమిండియా స్టార్ కేఎల్ రాహుల్ ఇప్పుడు నయా టార్గెట్ మీద ఫోకస్ చేస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ-2025లో దుమ్మురేపిన ఈ స్టైలిష్ బ్యాటర్.. త్వరలో మొదలయ్యే ఐపీఎల్-2025లోనూ అదరగొట్టాలని చూస్తున్నాడు. లక్నో సూపర్ జియాంట్స్ నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారిన రాహుల్.. డీసీ తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అనుకుంటున్నాడు. మంచి స్కోర్లు బాదుతూ ఆ టీమ్ సక్సెస్‌లో కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నాడు. అయితే అతడు చేజేతులా కెరీర్ నాశనం చేసుకుంటున్నాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి కారణం ఏంటనేది ఇప్పుడు చూద్దాం..కావాలనే వదులుకున్నాడా..ఐపీఎల్-2025కు ముందు నిర్వహించిన మెగా ఆక్షన్‌లో రాహుల్‌ను రూ.14 కోట్ల ధర చెల్లించి సొంతం చేసుకుంది ఢిల్లీ క్యాపిటల్స్. ఇంతకుముందు సారథిగా ఉన్న రిషబ్ పంత్‌ను వదిలేసి రాహుల్‌ను తెచ్చుకుంది డీసీ. దీంతో కొత్త సీజన్‌లో అతడే కెప్టెన్‌గా ఢిల్లీని ముందుండి నడిపిస్తాడని అంతా అనుకున్నారు. కెప్టెన్సీ ఎక్స్‌పీరియెన్స్ ఉంది కాబట్టి అతడ్ని సారథిగా నియమించడం పక్కా అని భావించారు. కానీ అనూహ్యంగా అక్షర్ పటేల్‌ను కెప్టెన్ చేసింది డీసీ. దీంతో అంతా షాక్ అయ్యారు. దీని వెనుక అసలు నిజం తెలిసి మరింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. రాహుల్ కెప్టెన్సీ వద్దనుకోవడంతోనే అక్షర్‌కు ఆ చాన్స్ దక్కిందని వినిపిస్తోంది.ఎందుకిలా చేస్తున్నాడు..రాహుల్‌కు కెప్టెన్సీ కొత్త కాదు. 2 సీజన్లు పంజాబ్ కింగ్స్‌కు, మరో రెండు సీజన్లు లక్నోకు సారథిగా వ్యవహరించాడతను. ఈ అనుభవం వల్లే కొన్ని సిరీస్‌ల్లో భారత జట్టుకు నాయకత్వం వహించే అవకాశాన్ని అతడు దక్కించుకున్నాడు. కానీ ఇప్పుడు డీసీ సారథ్యానికి అతడు కావాలనే దూరంగా ఉండటం తప్పుడు సంకేతాలను ఇస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే, చాంపియన్స్ ట్రోఫీలో రాణించడం ద్వారా వన్డే, టెస్ట్ టీమ్‌లో కేఎల్ పర్మినెంట్ బెర్త్ కన్ఫర్మ్ అయినట్లేనని అంటున్నారు. దీంతో ఫ్యూచర్‌లో కెప్టెన్సీ చాన్సుల్ని కొట్టిపారేయలేం. కానీ తాజా నిర్ణయంతో తనకు సారథ్యం మీద మోజు, ఆసక్తి లేదని అతడు చెప్పకనే చెప్పినట్లయింది. దీని వల్ల ఐపీఎల్‌లోనే కాదు.. టీమిండియాకు ప్రాతినిధ్యం వహించే సమయంలోనూ అతడ్ని కేవలం బ్యాటర్, కీపర్‌గానే కంటిన్యూ చేసే అవకాశాలు ఉంటాయి. అందుకే కెప్టెన్సీని వదులుకొని అతడు కెరీర్ నాశనం చేసుకుంటున్నాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# గ్రౌండ్‌లో బూతులు.. కావాలనే తిడతాడా.. క్లారిటీ ఇచ్చిన రోహిత్




క్రికెట్‌లో ఒక్కో కెప్టెన్‌ది ఒక్కో శైలి. కొందరు కూల్‌గా అన్ని వ్యవహారాలు చక్కబెడితే.. మరికొందరు అగ్రెషన్ చూపిస్తారు. మహేంద్ర సింగ్ ధోని లాంటి అరుదైన సారథులు ఎంత ప్రెజర్ ఉన్నా తాము కూల్‌గా ఉంటూ, ఇతర ఆటగాళ్లనూ అలాగే ఉంచుతారు. విరాట్ కోహ్లీ వంటి కెప్టెన్స్ దూకుడు కనబరుస్తూ, సహచరులనూ అదే తోవలో నడిపించి కావాల్సిన రిజల్ట్ రాబడతారు. ఈ రెండింటినీ కలిపితే అది రోహిత్ శర్మ స్టైల్ ఆఫ్ కెప్టెన్సీ అనొచ్చు. టీమ్‌ను కూల్‌గా నడిపిస్తూనే అవసరమైన సమయంలో అగ్రెషన్ డోస్‌నూ పెంచుతుంటాడు. ఈ క్రమంలో పలుమార్లు బూతులు, తిట్ల దండకం అందుకున్న సందర్భాలూ ఉన్నాయి. దీనిపై తాజాగా రియాక్ట్ అయ్యాడు హిట్‌మ్యాన్.మేమంతా ఫ్యామిలీగ్రౌండ్‌లో కొన్నిసార్లు ఎమోషనల్ అవుతుంటానని రోహిత్ చెప్పాడు. మ్యాచ్ కండీషన్స్‌ను బట్టి భావోద్వేగానికి గురవుతుంటానని తెలిపాడు. ఇలా ఎమోషనల్ అయిన సందర్భాల్లో కొన్నిసార్లు పరుష పదాలు వాడాల్సి వస్తుందన్నాడు హిట్‌మ్యాన్. అయితే అభ్యంతకర పదాలు వాడినంత మాత్రాన తప్పుగా అనుకోవాల్సిన పని లేదన్నాడు. తామంతా ఒక టీమ్ అని.. దేశం కోసం కలసి ఆడుతున్నామనే భావన లోలోపల ఉంటుందన్నాడు రోహిత్. తాము ఒక జట్టు మాత్రమే కాదు.. ఫ్యామిలీ కూడా అని స్పష్టం చేశాడు. ఎవరి మీదైనా తాను సీరియస్ అయినా, ఏమైనా అనేసినా అది తీవ్రంగా భావించొద్దన్నాడు. తామంతా సోదరులమని, ఒక కుటుంబంలో ఉండే ఎమోషన్స్, బాండింగ్, రెస్పెక్ట్ తమ మధ్య ఉందన్నాడు రోహిత్. కాగా, ఐపీఎల్-2025 కోసం సన్నద్ధమవుతున్నాడు హిట్‌మ్యాన్. నయా సీజన్‌లో రెచ్చిపోయి ఆడాలని అనుకుంటున్నాడు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పొయెటిక్ లవ్ స్టోరీగా 'కాలమేగా కరిగింది'





వినయ్ కుమార్ శ్రావణి మజ్జరి , అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'కాలమేగా కరిగింది' . ఈ సినిమాను మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన 'కాలమేగా కరిగింది' ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న రిలీజ్ కు రెడీ అవుతోంది. శనివారం ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు.'కాలమేగా కరిగింది' ట్రైలర్ ను గమనిస్తే... ఇదో ఫీల్ గుడ్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. గత జ్ఞాపకాలను వెతుక్కుంటూ ఓ యువకుడు తన పాఠశాల బాట పట్టడమే ఈ చిత్రంలోని ప్రధానాంశం. ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.

# 'గుండెజారి గల్లంతయ్యిందే'.. ఇప్పుడు ఎందుకిలా..



పుష్కరకాలం క్రితం జరిగిపోయిన విషయం గురించి బాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా తాజాగా స్పందించారు. నితిన్ హీరోగా నటించిన చిత్రం 'గుండెజారి గల్లంతయ్యిందే' చిత్రంలో ఆమె ఓ పాటలో కనిపించి సందడి చేశారామె. విజయ్‌కుమార్ కొండా దర్శకత్వం వహించారు. నితిన్‌తో ఉన్న స్నేహం కొద్దీ ఆమె స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆ పాట చేయడం గురించి వైరల్ కామెంట్స్ చేశారు. ఆమె మాట్లాడుతూ "నితిన్ నాకు మంచి స్నేహితుడు. ఓ సారి మేమంతా పార్టీలో ఉన్నప్పుడు తన సినిమాలో స్పెషల్ సాంగ్ ఉందని, అందులో డ్యాన్స్ చేయమని అడిగాడు. ఆలోచించి ఓకే చెప్పా. దానిని నేను సీరియస్‌గా తీసుకోలేదు. మూడు నెలల తర్వాత తను మళ్లీ నన్ను కలిశాడు. పాట ఫైనల్ చేశామని చెప్పాడు. నేను చేయలేనని చెప్పా. దానికి తను ఒప్పుకోలేదు. పట్టుబట్టాడు. తన కోసమే తప్పక అంగీకరించా. ఆ పాట వల్ల జరిగిన మంచి ఏదైనా ఉందంటే.. అప్పటి వరకూ నితిన్ నటించిన చాలా సినిమాలు సరిగ్గా ఆడలేదు. నేను భాగమైన 'గుండెజారి గల్లంతయ్యిందే' సూపర్ సక్సెస్ అయింది. నేషనల్ మీడియాలో కూడా ఆర్టికల్స్ వచ్చాయి. 'నీ వల్లే నా సినిమాకు నేషనల్ మీడియాలోనూ ప్రమోషన్స్ జరుగుతోంది' అని నితిన్ అనేవాడు. నాలుగురోజుల పాటు షూట్ చేశాం. ఇప్పుడు దాని గురించి మాట్లాడాలంటే కాస్త ఇబ్బందిగా ఉంటుంది" అని నవ్వుతూ చెప్పారామె.ఇంకా ఆమె చెబుతూ "నితిన్ సినిమాలో యాక్ట్ చేయడాని కంటే ముందు నాకు ఎన్నో సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. మన సినిమాల్లో యాక్ట్ చేయాలంటే అమ్మాయి తెల్లగా ఉంటే చాలు. బ్యాడ్మింటన్‌లో రాణిస్తోన్న సమయంలో నాకు సినిమా అవకాశాలు, నో చెప్పడం కూడా జరిగింది. సినిమా అనేది నేను ఎప్పుడూ ఊహించలేదు. ఇండస్ట్రీలో నాకెంతో మంది స్నేహితులు ఉన్నారు. ఇండస్ట్రీలో ఉంటే ఎలా ఉండాలో వారిని చూస్తే అర్థమైంది. నేను వారిలా ఉండలేను. సినిమాల్లో ఉండాలంటే ఎంతో మారాలి. సిగ్గు అనేది ఉండకూడదు. ఎన్నో విషయాల్లో సర్దుకుపోతూ ఉండాలి.

# అమ్మాయి హత్యకు కారకులు ఎవరు ..



రుషి కిరణ్ శ్వేత రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ కీలక పాత్రల్లో నటించిన సినిమా 'ది సస్పెక్ట్' టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. రాధాకృష్ణ దర్శకుడు. ఈ నెల 21న ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర మరియు తెలంగాణలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ "ప్రొడ్యూసర్ కిరణ్ ఎప్పటినుంచో స్నేహితులు. ఆయన ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడమే కాదు మంచి క్యారెక్టర్ లో నటించారు. పెద్ద సినిమాలు జీరో కలెక్షన్స్ చేసినవి ఉన్నాయి. చిన్న చిత్రాలు అద్భుతంగా ఆదరణ పొందినవీ ఉన్నాయి. ది సస్పెక్ట్ సినిమా చిన్న చిత్రాల్లో పెద్ద విజయం సాధించాలి. ఈ సినిమా విజయం సాధిస్తే రాధాకృష్ణ లాంటి దర్శకులకు మరిన్ని అవకాశాలు వస్తాయి" అన్నారు . నిర్మాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ "సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ది సస్పెక్ట్ సినిమాతో ఆ కల నెరవేరింది. రాధాకృష్ణ చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. రాధాకృష్ణే ఈ సినిమాకు అన్నీ తానై రూపొందించాడు. ది సస్పెక్ట్ సినిమా మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా" అన్నారు.దర్శకుడు రాధాకృష్ణ మాట్లాడుతూ " చిన్న చిత్రానికైనా పెద్ద చిత్రానికైనా పడే కష్టం ఒక్కటే. మేము ఈ సినిమాను అందరికీ నచ్చేలా మంచి సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ గా రూపొందించాం. ఒక అమ్మాయి హత్యకు కారకులైన వారిని పట్టుకునే క్రమంలో సాగే చిత్రమిది. కొత్త ఆర్టిస్టులైనా ఎంతో అనుభవం ఉన్న వారిలా బాగా యాక్ట్ చేశారు.

# డాడీ ప్లేస్ భర్తీ చేయబోతున్న స్టార్ డాటర్





పాలిటిక్స్, బిజినెస్ తర్వాత వారసులు ఎక్కువగా ఉండేది సినిమా రంగంలోనే! అయితే ఈ మూడు చోట్ల కూడా కఠోర శ్రమ చేసే వారే విజయపథంలోకి అడుగుపెడతారు. కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ డాటర్ కూడా ఇప్పుడు తండ్రి అడుగు జాడల్లో సినిమా రంగంలోకి అడుగు పెట్టబోతోంది. చిత్రం ఏమంటే... ఇటీవలే సుదీప్ తన తాజా చిత్రం ప్రమోషన్స్ టైమ్ లో 'తాను సినిమా రంగం నుండి వైదొలుగుతాన'ని చెప్పాడు. మరీ ముఖ్యంగా నటనకు స్వస్తి చెబుతానన్నాడు. అతను నటించిన 'మ్యాక్స్' (%మీుఇ%) సినిమా ప్రమోషన్స్ లో సుదీప్ ఈ మాట చెప్పాడు. నిజానికి తాను అలసిపోలేదని, కానీ ఏదో ఒక రోజు రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే కదా! అంటూ మాట్లాడాడు. అయితే అతని విరమణ వార్త వైరల్ అయిన నేపథ్యంలో సుదీప్ తన నిర్ణయాన్ని మార్చుకోవచ్చని కొందరు సన్నిహితులు చెబుతున్నారు. సుదీప్ యధాలాపంగా అన్న ఆ మాటలను మరీ అంత సీరియస్ గా తీసుకోనక్కర్లేదని, అతనికి ఏమంత వయసు మీద పడలేదని అభిమానులూ అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే... సుదీప్ ను రీప్లేస్ చేసే పని అతని కూతురు సాన్వీచేయబోతోంది. నిజానికి సాన్వీకి తాను 'సుదీప్ డాటర్' అనే ట్యాగ్ లైన్ వేసుకోవడం ఇష్టం ఉండదు. తనకంటూ ఓ గుర్తింపు లభించాలని, తన వ్యక్తిగత ప్రతిభను జనాలు గుర్తించాలని కోరిక. ఆ ఉద్దేశ్యంతోనే కొన్ని నెలల పాటు హైదరాబాద్ లోనే ఫిల్మ్ మేకింగ్ అండ్ యాక్టింగ్ కు సంబంధించిన వర్క్ షాప్ లోనూ పాల్గొన్నదట. సాన్వీకి కేవలం నటిగా మారాలనో, హీరోయిన్ అయిపోవాలనో కోరిక లేదట. తాను చాలా లావుగా ఉంటానని, తెర మీద అందంగా కనిపించడం కోసం కొద్ది రోజులుగా డైటింగ్ చేస్తున్నానని తెలిపింది. నటనకు ప్రాధాన్యం ఉన్న ఏ పాత్ర అయినా చేస్తానని చెబుతున్న సాన్వీ కెమెరా ముందే కాకుండా వెనుక తాపత్రయపడుతోంది.

# శారీరకంగా వేధించాడు.. బ్రేకప్‌పై మౌనం వీడిన ముద్దుగుమ్మ



ప్రముఖ నటి ఎరికా ఫెర్నాండెజ్ తన నటనతో సినీ ఇండస్ట్రీతో మంచి గుర్తింపును సంపా దించుకుంది. 'కసౌతి జిందగీ కి 2'లో ఎరికా ఫెర్నాండెజ్ ప్రేరణ పాత్రను పోషించింది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఎరికా ఫెర్నాండజ్ సినీ ఇండస్ట్రీకీ దూరంగా ఉంది. ఆమె దుబాయ్ లో స్థిరపడి చాలా ఏళ్లు అయింది. తమిళంతో పాటు కన్నడ, హిందీ భాషల్లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ అందాల భామ.. ఆది సాయి కుమార్ నటించిన 'గాలిపటం'చిత్రంతో తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించింది. ఆమె మళ్లీ ఎప్పుడు తెరపైకి వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల ఎరికా ఫెర్నాండెజ్ శార్దుల్ పండిట్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రిలేషన్ షిప్ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె తన భాగస్వామి నుంచి శారీరకంగా వేధింపులను ఎదుర్కొన్నానని వెల్లడించింది. ఆ రోజులను తాను ఇంకా మర్చిపోలేదని ఎరికా ఫెర్నాండెజ్ చెప్పింది.తెలుగు స్టార్ హీరోయిన్‌ను ఘోరంగా అవమానించిన నయనతారఎరికా ఫెర్నాండెజ్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.."నేను చాలా వైలెంట్ రిలేషన్ షిప్ అనుభవించాను. శారీరకంగా ఎన్నో వేధింపులను కూడా ఎదుర్కొన్నాను. కానీ ఆ సమయంలో ఈ విషయం గురించి బయటికి చెప్పాలి అనుకోలేదు. ఎందుకంటే నటిగా ఉన్నప్పుడు ప్రతీదీ వార్తగా మారుతుంది. పోలీసుల వద్దకు వెళ్తే.. అది మీడియా అంతటా వ్యాపిస్తుంది. ఆపై మీడియా పదునైన ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వస్తుంది. నేను పోలీసుల వద్దకు వెళ్తే ఫలితం ఎలా ఉంటుదో నాకు తెలియదు. న్యాయవ్యవస్థపై నాకు అంత నమ్మకం లేదు.

# తెలుగు స్టార్ హీరోయిన్‌ను ఘోరంగా అవమానించిన నయనతార



నయనతారను లేడీ సూపర్ స్టార్ అంటారు. పొగరులో, అహంకారంలో, కళ్లు నెత్తికెక్కడంలో, తనొక రాకుమారి అని భ్రమించడంలో ఆమె సూపర్ స్టార్. తన ప్రవర్తనతో ఎంతో మంది అభిమానులను సినీతారలు సంపాదించుకుంటారు. కానీ తన అసహ్యకరమైన ప్రవర్తన, అహంభావంతో తనకున్న అభిమానులను కూడా దూరం చేసుకోవడంలో నయనతార ముందుంటుంది. ఏం చూసుకొని మిడిసిపడుతోంది.. ఏం చేసుకొని ఎగిరెగిరి పడుతోందంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఎన్ని సంఘటనలు జరిగినా, మీడియాలో ఎన్నిసార్లు వార్తలు వచ్చినా తన ప్రవర్తనను ఏమాత్రం మార్చుకోని నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. దక్షిణాదిలోనే టాప్ హీరోయిన్ గా చెలామణి అయిన మీనాను దారుణంగా అవమానించింది.కనీసం మాట కూడా మాట్లాడలేదువాస్తవానికి మీనా చేసిన సినిమాలు, సూపర్ హిట్లతో పోల్చుకుంటే నయనతార స్థాయి చాలా తక్కువ. నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంటుంది. కనీసం స్టేజీమీదకు వచ్చిన మీనాను నయనతార కనీసం ఒక్క మాట కూడా పలకరించలేదంటే ఆశ్చర్యపోతారు. అంతేకాదు.. పక్కపక్కనే ఉండి ఫొటోలు దిగినా కూడా మాట్లాడలేదంటే ఎంత పొగరుతో మిడిసిపడుతుందో నయనతారను చూస్తే అర్థమైద్ది. సుందర్ సి దర్శకత్వంలో నయనతార మూకుత్తి అమ్మన్2 సినిమా చేయబోతోంది. దీనికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగితే కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, అలనాటి తారలు ఖుష్ బూ, మీనాతోపాటు రెజీనా కసాండ్రా, కేఎస్ రవికుమార్, యోగిబాబు, గణేష్, హిప్ హిప్ ఆదితోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఖుష్ బూ, మీనా కలిసి స్టేజీమీదకు రాగా నయనతార ఖుష్ బూను కౌగిలించుకుంది.

# సమంత ఇదంతా ఎప్పుడు చేసింది..



సమంత తన సొంత బ్యానర్ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్న తొలి చిత్రం 'శుభం' ఈ సినిమా చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. ఇక త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఈ చిత్రం ఉండబోతోందని తెలుస్తోంది. వసంత్ మరిగంటి రాసిన ఈ కథను 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్నారు.త్రాలాల బ్యానర్ మీద ఈ సినిమాను మొదటి ప్రాజెక్ట్‌గా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుందని సమంత అన్నారు. ఈ చిత్రంలో సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మృదుల్ సుజిత్ సేన్ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు.

# లూసిఫర్ 2 వాయిదా.. దర్శకుడు కామెంట్



మోహన్‌లాల్ కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్' పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా వాయిదా పడిందంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. దీనిపై పృథ్వీరాజ్ సుకుమారన్ స్పందించారు. ఆ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు. లైకా ప్రొడక్షన్ బ్యానర్‌పై ఈ సినిమా విడుదల కానుంది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేయడం లేదంటూ సోషల్ మీడియాలో కొందరు పోస్టులు పెట్టారు.వీటికి పరోక్షంగా పృథ్వీరాజ్ స్పందిస్తూ "ఇది సరైన సమయం.. అందరూ చాలా జాగ్రత్తగా ఉండండి. విలన్ మీ కోసం వచ్చేస్తున్నాడు. తాను సిద్ధంగా లేదని ఒప్పించడానికి విలన్ ప్రయత్నిస్తున్నాడు. అది అతడి గొప్ప ట్రిక్" అని రాసుకొచ్చారు. 'లూసిఫర్'కు కొనసాగింపుగా వస్తున్న చిత్రమిది. మార్చి 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకుంది. 2గంటల 59 నిమిషాల నిడివితో గల ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861